

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 18 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 23


# దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ



సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్

తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ తొలి స్థానం

ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల ఫలితంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్: పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణ ను 21 నెలల కాలం లోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార , పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం మిగతా 2లో..

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు తూచ తప్పకుండా అమలు చేస్తున్నాం

రాష్ట్ర అటవీ, పర్యావరణ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





వరంగల్, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్, ఆర్థిక క్రమ శిక్షణతో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఆరు గ్యారంటీలతో పాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలను తూచ తప్పకుండా ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేస్తున్నామని రాష్ట్ర అటవీ, పర్యావరణ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ ఓ సిటి ఎదరుగా గల ఐడిఓసి మైదానంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా మిగతా 2లో..

## ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు మేలు

మంత్రి సీతక్క వెల్లడి



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్) : ప్రజా పాలన ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాల్లో మేలు జరుగుతుందని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ప్రజాపాలన మిగతా 8లో..

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

జిల్లా కలెక్టర్, ఎస్పీ లను ప్రత్యేకంగా అభినందించిన ప్రభుత్వ విప్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ హాజరై పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.జాతీయ జెండా ఆవిష్కరించి జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రసంగించారు. ఈ సందర్భంగా విప్ జిల్లాలో మిగతా 2లో..

## నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలన

ఎందరో మహనీయుల త్యాగఫలమే తెలంగాణ

రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్

ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్: నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగుతుందని ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో,ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు గుర్తుంటాయని మిగతా 5లో..

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరెట్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా విచ్చేయగా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మిగతా 5లో..




ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ

ఆహ్వానము



39 సం॥లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉపాధ్యాయుడిగా సేవలందించి,
ఎందరో విద్యార్థినీ, విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచిన మృదుస్వభావి, నిష్కల్మష హృదయుడు,

శ్రీ ఊరుగొండ ఉప్పలయ్య-రాజలక్ష్మి గారు

B.Sc., B.Ed

GHM, MEO Ghanapuram (M)

తేది : 19 సెప్టెంబర్ 2025 శుక్రవారం
సమయం : ఉ॥ 11-30 గం॥ల నుండి...
వేదిక : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గణపురం (ము)

సభాధ్యక్షులు :
శ్రీ పాశం బాపు గారు, S.A. (Maths), ZPHS Dharmaraopeta

ముఖ్య అతిథి

శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు

MLA, Bhupalpally Constituency

# దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ



మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార , పౌర సంబంధాల శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల ఫలితంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నట్లు తెలిపారు. అర్థిక వృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్ర స్థానం లో నిలిచిందని చెప్పడానికి గర్విస్తున్నట్లు పేర్కొన్నారు. రూ. 3,79 లక్షల తలసరి ఆదాయంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తొలి స్థానం లో నిలిచిందని, తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. 2035 నాటికి తెలంగాణ అర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ది సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు.

సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అన్నారు. దీనికి చరిత్రే సాక్ష్యమని పేదలకు అందుబాటులో నిత్యావసరాలు అందించే ఉద్దేశంతో 1957 లోనే అనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించినట్లు తెలిపారు. 70 ఏళ్లుగా పిడిఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా కల్పిస్తుందని ,అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఈ ఏడాది ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి నట్లు తెలిపారు. ప్రతి నెలా 3 కోట్ల 25 లక్షల మంది పేదలకు 17 వేల రేషన్ షాపుల ద్వారా 2 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేసి పేదల ఆకలిని ప్రజా ప్రభుత్వం తీరుస్తుందని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూశారని చెప్పారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురు చూపులకు పరిష్కారం లభించిందన్నారు. సెప్టెంబర్ 17 , 1948 నాడు తెలంగాణ ప్రజలు నిజాం రాజరికి వ్యవస్థకు కూలదోసి



ప్రజాస్వామ్య ప్రస్థానానికి నాంది పలికారని అన్నారు. ఈ శుభ దినాన్ని విలీనం అని ఒకరు , వియోచనం అని ఒకరు స్వప్రయోజనాల కోసం నాటి అమరల త్యాగాలను పల్చన చేసేలా ప్రవర్తించడం సరి కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాన్ని రాష్ట్ర



వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపి డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమీషనర్ చాహత్ బాజ్ పేయ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ , అధికారులు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి..



యూరియా పంపిణీ (సరఫరా) లో నిమగ్నమై రైతులకు క్షేత్రస్థాయిలో వేగంగా పారదర్శ కంగా సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,లను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు, ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన పుర ప్రముఖులు, అధికారులు, విద్యార్థిని, విద్యార్థులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, హార్టికల్చర్ అధికారి మరియన్న, మైనారిటీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాఘవరెడ్డి, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వరరావు,అన్ని విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమ పథకాలు తూచ తప్పకుండా అమలు చేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి..

నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిని మంత్రి పుర ప్రముఖులకు, అధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందుకు విశ్వ కర్మ జయంతి సందర్భంగా మంత్రి కొండా సురేఖ విశ్వకర్మ మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర లో సెప్టెంబర్ 17వ తేదికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైన సెప్టెంబర్ 17 ను తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలియచేయడానికి సంతోషిస్తున్నట్లు తెలిపారు. వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎందరో త్యాగధనుల త్యాగాలు,





పోరాటాల ఫలితంగా ఈ విజయం సాధించుకున్నామని తెలిపారు. ఆ త్యాగధనులందరికి ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్యం పొందిన సమయం లో దేశం రెండు రకాల పరిపాలన ప్రాంతాలుగా ఉండేదని, బ్రిటీష్ వారు ప్రత్యేకంగా పరిపాలించిన బ్రిటిష్ ఇండియా ఒక భాగం కాగా , స్వదేశీ రాజుల పరిపాలన లో ఉన్న సంస్థానాలు మరో భాగమన్నారు. మన స్వాతంత్ర సమరయోధుల, మేధావుల దూర దృష్టి , ప్రభావంతమైన చర్యల వల్ల భారత దేశం ఒక శక్తి వంతమైన గణతంత్రంగా అవతరించిందన్నారు. వేడుకల్లో మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ , డిసిపి అంకిత్ కుమార్, అదనపుల కలెక్టర్ సంధ్యా రాణి, డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, ఏసిపి శుభం, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, అన్ని శాఖల కు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి మార్గదర్శి మోదీ

## బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు - కొంగర రవి కుమార్

### గీసుగొండలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు,తెలంగాణ విమోచన దినోత్సవం



గీసుగొండ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): దేశ అభివృద్ధికి మార్గదర్శి ప్రధాని మోదీ అని గీసుగొండ బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొంగర రవికుమార్ అన్నారు.దేశ ప్రధాని నరేంద్రమోదీ 75వ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొంగర రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ కేవలం ఒక రాజకీయ నాయకుడు కాదని,ఆయన దేశానికి దిశా నిర్దేశం చేసిన దార్శనికుడన్నారు.ఆయన పాలనలో భారతదేశం ప్రపంచ వేదికపై సత్తా చాటుతోందని పేర్కొన్నారు.ఉజ్వల యోజన ద్వారా కోట్లాది పేద మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందించారన్నారు. డిజిటల్ ఇండియా ద్వారా యువతకు కొత్త అవకాశాలను కల్పించారని,మేక్ ఇన్ ఇండియా ద్వారా ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తిని నింపారని తెలిపారు.అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రతిష్ఠను పెంచిన నేతగా మోదీ చరిత్రలో నిలిచిపోయారన్నారు. గీసుగొండ మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొంగర రవి కుమార్ అంబేద్కర్ సెంటర్ వద్ద జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.తెలంగాణ విమోచన దినోత్సవం కేవలం ఒక జ్ఞాపకం కాదని,ఇది మన స్వేచ్ఛా హక్కుల చిహ్నం అన్నారు.నిజాం పాలనలో పీడిత ప్రజలు అన్యాయం,దోపిడీ,కట్టుదిట్టమైన శాసనాల మధ్య జీవించారని,స్వాతంత్ర్య స్ఫూర్తితో పోరాడి,చివరికి భారత్లో విలీనం కావడంతో మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకోగలుగుతున్నా మని అన్నారు.సెప్టెంబర్ 17ను ప్రతి ఒక్కరూ గర్వంగా జరుపుకోవాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి కూతురు రాజు,మండల ప్రధాన కార్యదర్శి సల్ల రాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లం కేదరి, మండల కార్యదర్శులు కందికొండ ప్రదీప్,బొత్తా సదానందం ,బీ జేవైఎం మండల అధ్యక్షుడు అడువాలా అఖిల్, బొల్లం అనిల్,బొత్తా రాము లు ,కొంగర రంజిత్, అల్లం చిరంజీవి,మర్రి రాజ్ కుమార్,కోట ఏలీయా ,చాపర్తి నవీన్, చాపర్తి అనిల్, కోట శివకుమార్,శివ,కందారి మురళి,సీనియర్ నాయకులు రాజేశ్వరరావు,చాపర్తి సాంబయ్య,తాటి చంద్రు,బొత్తా మోగిలి, బొత్తా యది,గణేష్, కొంగర అన్వేష్,కొంగర అభి,పొన్నాల మహేందర్, పొన్నాల నిఖిల్,మైదం వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు అండగా ఉంటా

### స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు - నాగుర్ల వెంకటేశ్వరరావు

### ధర్మారంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యమకారున్ని పరామర్శించిన నాగుర్ల



గీసుగొండ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)పరకాల నియోజకవర్గంలో ఏ ఉద్యమకారు నీకైనా తాను అండగా ఉంటానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగూర్ల వెంకటేశ్వరరావు తెలిపారు.మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకులు గంగుల రమేష్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమిటీ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగూర్ల వెంకటేశ్వరరావు గంగుల రమేష్ నివాసానికి వచ్చి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం చేశారు.పరామర్శించిన వారిలో వరంగల్ జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు గుర్రం రఘు, గీసుకొండ మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు కొంగ సురేందర్, గొర్రెకుంట మాజీ కార్పొరేటర్ లాదెళ్ల బాలు, స్థానిక ఉద్యమకారులు పోలబోయిన ప్రభాకర్,పోలేబోయిన కృష్ణ, గాదే సందీప్,ధర్మారం గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నాసం మల్లేశం,మండల ఉద్యమకారులు రాతిపల్లి రాజు,బరపటి రాజు,కక్కర్ల వెంకటేశ్వర్లు,పెళ్లి మోహన్, లకిడి రామారావు,మండల సదానందం,తుప్పరి పరుశరాములు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగూర్ల వెంకన్న మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులు,ఎంపిటిసిలు జడ్పిటిసి,అలాగే విలీన గ్రామాలలో మూడు డివిజన్లను బిఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని,ప్రతి ఉద్యమకారుడు కసితో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పరకాల నియోజకవర్గంలో అత్యధిక సీట్లను గెలిచి కెసిఆర్ కు కానుకగా ఇవ్వాలని నాగూర్ల వెంకన్న పిలుపునిచ్చారు.పరకాల నియోజకవర్గంలో ఏ ఉద్యమకారుడు కైనా ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని,అధైర్య పడవద్దని,అన్నివేళలా ప్రతి ఉద్యమకారుడికి అండగా ఉంటానని పేర్కొన్నారు.



# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

### మోదీ జన్మదినం సందర్భంగా ఎలుకుర్తిలో పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు

గీసుగొండ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బిజేపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు.విశ్వకర్మ జయంతి,దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా మండలంలోని ఎలుకుర్తి,ఆరే పల్లిలో బీజేపీ మండల నాయకులు చొక్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎ.రాజి రెడ్డి, తుమ్మనపల్లి వంశీ,కొమ్మెర మణికంఠ, బూర సందీప్,నాయకోటి చాణిక్య, ఉపాధ్యక్షులు తుమ్మనపల్లి శంకర్రావు, రాణి, జిల్లా కౌన్సిల్ మెంబర్ జాన్ విక్రమ్, మాజీ ఎంపీపీ కామని భాస్కర్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు బూర్గుల యుగేంధర్, సోషల్ మీడియా కన్వీనర్ చిలువేరు శివ, స్థానిక నాయకులు ఆకుల వెంకన్న, ఆరకట్ల ప్రవీణ్, ముల్క సత్య నారాయణ, మాడిశెట్టి రాము,గటికే నాగరాజు, ఎంబడి రాజశేఖర్,బుసారి ప్రదీప్,తుమ్మనపెల్లి రాజు,లడే విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

### తెలంగాణ విమోచనం సందర్భంగా జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన డివిజన్ అధ్యక్షురాలు ప్రసన్న రామ్ ప్రసాద్

గీసుగొండ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ధర్మారంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షురాలు ప్రసన్న రాంప్రసాద్ ఆద్వర్యంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను16వ డివిజన్ అధ్యక్షురాలు జాలిగపు ప్రసన్న రాంప్రసాద్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జన్మదిన కేక్ను కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు,జిల్లా కౌన్సిల్ మెంబర్ గోదాసి అశ్విని కుమార్,బీజేపీ జిల్లా నాయకులు అరే కుమార్,సుంకరి రాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతల శ్రీనివాస్,బొమ్మగాని దిలీప్ కుమార్, డివిజన్ కార్యదర్శి వేణు,డివిజన్ సీనియర్ నాయకులు సభవత్ గణేష్,భూత్ అధ్యక్షులు పర్శ నాగరాజు, లింగమూర్తి,పాలబోయిన నవీన్,గట్టికొప్పుల వీరేశం,బామాండ్లపెల్లి విజయ్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఝాన్సీ రెడ్డి పరామర్శ



తొర్రురు సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. తొర్రురు మండలం మడి పెల్లి గ్రామానికి చెందిన మంకలా యకయ్య వెంకటాపురం గ్రామంలో నలమస వెంకటయ్య లు ఇటీవల కాలంలో మరణించడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రఘాడసానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎవరు అధైర్య పడవద్దు అని పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటదని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్దే ఏకైక లక్ష్యంగా పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరే వరకు అహర్నిశల కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.



# జిల్లాలో స్వచ్ఛతాహి సేవ ప్రోగ్రాం ప్రారంభం

## ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రతకు ప్రాధాన్యం

## మంత్రి సీతక్క వెల్లడి

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్): స్వచ్ఛతాహి సేవ ప్రోగ్రాంలో భాగంగా జిల్లాలో ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణ స్వచ్ఛతాహి సేవ ప్రోగ్రాంలో భాగంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ ప్రోగ్రాంలో భాగంగా జిల్లాలో ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుపడి దోమలు, ఈగలు రాకుండా శుభ్రంగా వాతావరణం ఉంటుందని, స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామాలలో మల్టీపర్పస్ స్టాప్ కి ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపు నిచ్చారు. ఈ కార్య







క్రమంలో అన్ని పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ పరిసరాలు అన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలోని ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు హెల్త్ క్యాంపులు వివిధ వివిధ అవగాహన కార్యక్రమాలు రంగోలి వ్యాసరచన కార్యక్రమాలను విద్యార్థుల, మహిళా సంఘాల ద్వారా గ్రామంలోని యూత్ ద్వారా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమాలు 17వ తారీకు నుండి అక్టోబర్ రెండవ తారీకు వరకు నిర్వహించవలసిందిగా ఆదేశించారు. అక్టోబర్ రెండు నాడుపెద్ద ఎత్తున గ్రామసభ నిర్వహించి ఒడియా ప్లస్ మోడల్ గ్రామంగా తీర్మానాలు జరిపించి అవగాహన కార్యక్రమాలు చేసే విధంగా చర్యలు తీసుకునే విధంగా చూడాలని అన్నారు. రోజువారీగా గ్రామపంచాయతీలలో చేపించి పారిశుద్ధ్యన్ని మెరుగుపడేలా చర్యలను తీసుకోవాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారి, పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరీష్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ భానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ దేవరాజు, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశాన్ని సూపర్ పవర్ గా మార్చడమే మోదీ లక్ష్యం



## దేశ అభివృద్దే ధ్యేయంగా ముందుకు

## దేశ రైతుల సంక్షేమమే ప్రధాని టార్గెట్

## ప్రధాని జన్మదినం సందర్భంగా నేటి నుంచి

## అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు

## బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

## పలుచోట్ల రక్తదాన శిబిరాల ప్రారంభోత్సవం

వరంగల్ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)భారతదేశ సూపర్ పవర్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు శ్రమిస్తున్నారని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందరమే లక్ష్యంగా కేంద్రం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఇందులో భాగంగానే అమెరికా ఎంత ఒత్తిడి చేసినా రైతుకు నష్టం కలిగించే పరికరాలను దిగుమతి చేసుకునేందుకు నిరాకరిస్తున్నారని వెల్లడించారు. దీంతో కక్ష కట్టిన అమెరికా ఇండియాపై ఎన్ని టారీఫ్ లు విధించినా భయపడకుండా రైతు క్షేమం కోసం పాటుపడుతున్నారని వివరించారు.ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా నేటి నుంచి గాంధీ జయంతి లాల్, బహదూర్ శాస్త్రి జయంతి ఆయన అక్టోబర్ రెండు వరకు సేవాపక్ష కార్యక్రమాలను జిల్లా కన్వీనర్ కనుకుంట్ల రంజిత్, కో కన్వీనర్లు కర్నే రవీందర్, కొంతం సంగీత్ గార్ల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే బీజేపీ నేతలు బుధవారం పలుచోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తదానానికి యువత ముందుకు రావడం ఆనందంగా ఉందని రవికుమార్ వెల్లడించారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను నరేంద్ర మోడీ ప్రపంచానికి చాటుతూ, దేశ గొప్పతనాన్ని తెలియజేస్తున్నారని తెలిపారు. ఎప్పటికైనా ప్రపంచానికి విశ్వ గురువుగా భారత్ నిలవడం ఖాయమని, అది నరేంద్ర మోడీ తోనే సాధ్యమని స్పష్టం చేశారు.రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా పడకేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ఆరోపించారు. ఇప్పటికిప్పుడు స్థానిక ఎన్నికలు వస్తే కాంగ్రెస్ రాష్ట్రంలో పూర్తిగా గల్లంతు అవుతుందన్న భయంతోనే స్థానిక ఎన్నికలను నిర్వహించకుండా కుంటి సాకులతో తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు.ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినా అధిక సీట్లను బిజెపి గెలుచుకోవడం ఖాయమని గంట రవి స్పష్టం చేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వలేమని రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేయడం సిగ్గుచేటని రవికుమార్ ధ్వజమెత్తారు. సర్కారు చేతగాని తనంతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు రోడ్డుపై పడిందని ఆరోపించారు. బకాయిలు చెల్లించకుంటే కళాశాలలను బంద్ చేస్తామని కళాశాలల యాజమాన్యాలు హెచ్చరిస్తున్నా డబ్బులు లేవంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడమేనని విమర్శించారు.



## ఐడిఓసి నిర్మాణ పనులల్లో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

### సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్): ఐడిఓసి నిర్మాణ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం (కలెక్టరేట్ కాంప్లెక్స్) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కలెక్టరేట్ భవనంను కలియ తిరుగుతూ స్టేట్ బోర్డు ఛాంబర్, కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరం, వీడియో కాన్ఫరెన్స్ హాలు, ఇతర శాఖల అధికారులకు కేటాయించే గదులను పరిశీలించారు. ఈఈ ఆర్ అండ్ బి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత లోపించకుండా గ్రానైట్, ఎలక్ట్రిషన్, ప్లంబింగ్ మ్యాన్ పవర్ ను పెంచి త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ఎంట్రన్స్ వద్ద రెడ్ సెల్ తో రోలింగ్ చేయించి సుందరీకరణ పనులు చేయాలని చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్ అండ్ బి శ్యామ్ సింగ్ సంబంధిత శాఖ అధికారులు, గుత్తేదారులు, తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ నేత కుటుంబానికి అండగా ఉంటాం

### ఎమ్మెల్యే జీఎస్సార్ లక్ష 90 వేల చెక్కు అందజేత



చిట్యాల, సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్: మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత చెన్న చందర్ కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటున్న తిరుమలాపూర్ చెన్న చందర్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. ఒక లక్ష 90 వేల రెండు చెక్కులు మంజూరు కాగా, బుధవారం బాధితుడు చందర్ ఇంటికి రాష్ట్ర గిరిజన డెవలప్ మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ డాక్టర్ బెల్లయ్య నాయక్, జిల్లా కలెక్ట ర్ రాహుల్ శర్మ తో కలిసి వెళ్లి చెక్కులను అందజేశారు. ధైర్యంగా ఉండాలని చందర్ కు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొకిరాల మధు వంశీకృష్ణ, భానుచందర్ తదితరులు ఉన్నారు.

# నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలన



మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్ అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 సంవత్సరాల క్రితం తెలంగాణ గడ్డపై రాచరికానికి, నియంతృత్వానికి, పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా సాయుధ వీరులు నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను ముట్టడించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం సెప్టెంబర్ 17, 1948న మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైందన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటుగా పేర్కొన్నారు. తెలంగాణ అంటే త్యాగం. ఆ త్యాగాలకు ఆద్యుడు దొడ్డి కొమురయ్య, వరంగల్ కు చెందిన షేక్ బందగి భాను నాయక్ లకు నివాళులర్పించారు. తమ ప్రాణాలను ఒడ్డి సాయుధ పోరాటానికి ఊపిరి పోసిన నాటి సాయుధ పోరాటంలో ఎందరో తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. సర్వం కోల్పోయినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయక ఆనాటి సాయుధ పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రస్థానంలో అత్యంత కీలకమైన రోజని, ఈ శుభదినాన్ని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. సెప్టెంబర్ 17, 1948న తెలంగాణ ప్రజలు నిజాం రాచరిక వ్యవస్థను కూలదోసి... ప్రజాస్వామ్య ప్రస్థానానికి నాంది పలికారన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం 4 కోట్ల ప్రజల ఆకాంక్ష, వారి ఆలోచన, నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి, గడిచిన పదేళ్లలో ప్రజలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో తమ భాదలు తీరతాయని ఆశించారో అవి నెరవేరలేదన్నారు. ప్రభుత్వ ఆశ, ఆలోచన, ఆచరణ ప్రతీది ప్రజా కోణమేనని, అందుకే ఈ శుభ దినాన్ని ప్రజా పాలన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా, బాధ్యతగా ఉండాలని, ప్రతి నిర్ణయంలో ప్రజల కోణం ఉండాలని, అమరుల ఆశయాలు ఉండాలని, యువత ఆకాంక్షలు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుండి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ, విధ్వంసమైన తెలంగాణ పునరుజ్జీవనానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉద్యమ కాలంలో తెలంగాణ ఆకాంక్షలను గళమెత్తి వినిపించిన అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గీతాన్ని మన రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించి తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టామని అన్నారు.ఈ వేడుకల్లో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ ఖరే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పి నరేష్ కుమార్,అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై గీతాలు ఆలపించారు.అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన స్వచ్ఛత హీ సేవ 2025 వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు.





# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**ముఖ్య అతిధి గా విచ్చేసిన ప్రభుత్వ విప్,**

**ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య**

**స్వాగతం పలికిన ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్**

**( రెవిన్యూ )బెన్షలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్**

**జాతీయ పతకాన్ని ఆవిష్కరించి అమరవీరుల స్తూపనికి నివాళులు**

మొదటి పేజీ తరువాయి..

అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పూలబొకే ను అందించి ఘన స్వాగతం పలికిన అనంతరం పోలీస్ అధికారుల నుండి ముఖ్య అతిధి గౌరవ వందనం స్వీకరించారు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జాతీయ జెండా ను ఆవిష్కరించిన పిమ్మట ముఖ్య అతిధి తో పాటు ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ,జడ్పీ సీఈఓ మాధురి షా, ఆర్డీవో అమర వీరుల స్తూపనికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జిల్లా లోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సందేశం ద్వారా వివరించారు. వేడుకల అనంతరం అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్చోత్సవ్ పక్షోత్సవాలను పురస్కరించుకొనిస్వచ్ఛతా హి సేవ 2025 లో భాగంగా కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ సెల్ఫీ ఫోటో లు దిగి స్వచ్ఛతాయే మన నినాదం ఆరోగ్యమే అన్నింటి కన్నా ప్రధానమని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివ రాజ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు







## కలెక్టరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

వరంగల్, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా పాలన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, కలెక్టరేట్లోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి, లతో కలిసి సంబంధిత అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించిన మంత్రి**



వరంగల్, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతం లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భం గా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథి గా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, నగర పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమీషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, కలరింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులకు సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తగినంత లైటింగ్, పారిశుధ్యం, మంచినీటి సౌకర్యం, సీటింగ్ ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్ , వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్సు , అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, తెలంగాణ సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులతో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. ఉర్స్ తో పాటు కాశిబుగ్గ, రంగశాయిపేట, శివనగర్ లలో కూడా



ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని విజయవంతంగా జరిగేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అన్నారు. మహిళ సంఘాలచే ఫుడ్ స్టాల్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఒక జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నారని, ఈ నెల 21న వెయ్యి స్తంభాల దేవాలయంలో నిర్వహిస్తున్న సంబరాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని, లైటింగ్ డస్టింగ్ బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డేక్క తొలగింపు గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు చేయడం తో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీడబ్ల్యూఎంసి ముందుకు వెళుతున్నదని తెలిపారు. మంత్రి సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తి గా మిగిలియున్న పనులు ఉంటే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.నగర పోలీస్ కమిషనర్ సందర్భంగా ప్రీత్ సింగ్ మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం, పార్కింగ్, సిసి కెమెరాలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డిసిపి సలీమా, డిఆర్ ఓ విజయలక్ష్మి, పోలీస్, ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ప్రభాకర్ రావు, ఏసీపీ శుభం ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్, డిడబ్ల్యూ ఓ, ఎన్పిడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, కార్పొరేటర్ ప్రవీణ్ ఉర్స్, కాశిబుగ్గ, రంగశాయిపేట, శివనగర్ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్, కుమార్ మధుసూదన్ రాంమూర్తి సందీప్,బయ్యా స్వామి తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం -2025 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కమిషనరేట్ పరిపాలన భవనం ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి,ప్రభాకర్ రావు, సురేష్ కుమార్ తో పాటు, ఏసీపీలు ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నేతల తీరు సిగ్గుచేటు



**మీరు విలీనం చేసుకున్న ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడరు**

**కాళేశ్వరం అవినీతిపై మాట్లాడనివారు**

**కడియం గురించి మాట్లాడుతున్నారు**

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ , సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం అవినీతి పై మాట్లాడని బీఆర్ఎస్ నాయకులు కడియం శ్రీహరి పార్టీ మార్పు గురించి మాట్లాడుతున్నారని, కాళేశ్వరం అవినీతిపై ఇప్పటికీ వారు ప్రజలకు సమాధానం చెప్పలేదని కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు,శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ ఎంపీ కడియం కావ్య, పరకాల,వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి,కే ఆర్ నాగరాజు తో కలిసి మీడియాతో మాట్లాడారు. నాడు బీఆర్ఎస్ లో విలీనం చేసుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఆకాంక్షతో కొందరు కాంగ్రెస్ తో కలిసి నడుస్తున్నారన్నారు. తమ హయాంలో కట్టిన ఏళ్లనాటి ప్రాజెక్టులు చెక్కుచెదరలేదన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం తాము కృషి చేస్తుంటే మీరు ఉనికి కోసం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడంలో బీఆర్ఎస్ నేతలు ఘనులన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజవర్గ అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనంతగా నిధులు మంజూరు చేయించుకుని అభివృద్ధి చేపట్టారన్నారు. ఎన్నికలు వచ్చినా, రాకపోయినా ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు నిత్యం శ్రమిస్తున్నారన్నారు. అధికారం కోల్పోయిన తరువాత బీఆర్ఎస్ నేతలు సత్య హరిచంద్రుల్లా మాట్లాడటం సిగ్గుచేటని పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రతిపక్షం కూడా ఉండాలని ప్రజలు ఎన్నుకుంటే నాటి కేసీఆర్ కనీసం ప్రతిపక్ష హోదా లేకుండా చేశారన్నారు. దళిత నాయకుడు ప్రతిపక్ష నేతగా ఉంటే ఓర్వలేని కుసంస్కారి కేసీఆర్ అని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసం లేదు అంటున్న మీరు దమ్ముంటే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు రాజీనామా చేయించి ఎన్నికల్లో గెలవాలన్నారు. తమ ప్రభుత్వంపై ప్రత్యక్షంగా పోరాడటం చేత గాక బీజేపీ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకున్న మీరు విమర్శించి దిగజారవద్దన్నారు. బీఆర్ఎస్ నేతలకు దమ్ము ఉంటే మీ పార్టీ నాయకురాలు కవిత అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పాలని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణ విద్యార్థుల బలిదానాల మీద పదవులు పొందిన నేతలు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. ప్రజలు పక్కన పెట్టినా కూడా సిగ్గులేకుండా ఇంకా అధికార మోహం కోసం తిప్పలు పడుతున్నారన్నారు.మూతి మీద మీసం లేని మీరు సీఎం రేవంత్ రెడ్డి మొగతనం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ప్రజలంతా గమనించాలని, సొంత పార్టీలో సమవుజ్జి లేని వీళ్ళు మన ప్రభుత్వ పాలనపై విమర్శలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టేనని అన్నారు. నాడు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడిన మాటలు ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల రామక్రిష్ణ, పి. వెంకట్రామ్ రెడ్డి,లక్ష్మారెడ్డి, టి.విద్యాసాగర్,వెంకట్, రహీమున్నీసా, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు ప్రగతి నివేదిక రిపోర్టును అందజేసిన కుడా చైర్మన్ ఇనగాల



హనుమకొండ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య; కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి కుడా చైర్మన్ గా తన బాధ్యతలను విజయవంతంగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సంవత్సర కాలంలో చేపట్టిన ప్రగతి నివేదిక రిపోర్టును బుధవారం ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



# అమరుల త్యాగం మరువలేనిది

**పరకాల గడ్డ చారిత్రక ప్రాధాన్యత గల ప్రాంతం**

**పరకాల అమరుల చరిత్ర ద్వారా భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి**



పరకాల, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్, అమరుల త్యాగం మరువలేనిదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సెప్టెంబర్ 17 వ తేది తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామం, అమరవీరుల స్మారక భవనం నందు నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులకు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ఎందరో మహానీయుల త్యాగఫలం రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్ లో విలీనమైన తెలంగాణ సెప్టెంబర్ 17 శుభదినం రోజు జరుపుకుంటున్న ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జవహార్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలన పై , రజాకర్ల దురాగతాలపై సైనిక చర్య జరిపి యుద్ధంలో నిజాం ను ఓడించి తెలంగాణ కు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు కల్పించారని అన్నారు. పరకాల గడ్డ చారిత్రక ప్రాధాన్యత గల ప్రాంతమని, అమరుల త్యాగం మరువలేనిదన్నారు. పరకాల అమరుల చరిత్ర ద్వారా భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ లో తెలంగాణ ప్రజాలు నయా నిజాం కేసీఆర్ నిరంకుశ పాలన ను అంతమెందించి ప్రజా పాలన తీసుకువచ్చిన సందర్భంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. రైతులు, మహిళలు, యువకుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు సన్న బియ్యం , ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు , బస్సులు , సోలార్ పవర్ ప్లాంట్ లు, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ అత్మీయ భరోసా తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, సమర యోధులు, వారి వారసులు తదితరులు పాల్గొన్నారు.







# పోష కాహారం అందేలా చర్యలు తీసుకోవాలి



చిట్యాల, సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్: ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహారాన్ని పిల్లలకు అందించే బాధ్యత అంగన్ వాడి టీచర్ల దేనని సరైన పోషణతో సంపూర్ణ ఆరోగ్య సమ సమాజం రూపు దిద్దుకుంటుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణ రావు ఆన్నారు. బుధవారం మండలంలోని జూకల్ రైతు వేదికలో పోషణ మాస మహోత్సవాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



## పౌష్టికాహారంతోనే సహజ ఆరోగ్యం

## ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు

## పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించాలి

## పోషణ లోపం లేని జిల్లాగా తయారు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు జరగనున్న పోషణ మాస మహోత్సవాలలో ప్రతి ఇంటిని సందర్శించి పోషన్ లోపం ఉన్న గర్భిణీ లను, తల్లులను, చి న్నారులను గుర్తించి ఆరోగ్య వంతులుగా చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పిల్లలు ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్ వాడీ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన అంగన్ వాడి భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటుందని ఎలాంటి లోటు రాకుండా చూస్తామన్నారు. పిల్లలకు సక్రమంగా పోష కాహారం అందేలా చర్యలు తీసుకో వాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బంది పై ఉందని సూచించారు. పోషణ లోపం వల్ల చిన్న తనం నుండే వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పదుతున్న వారిని గుర్తించి ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలని



ఆయన పేర్కొన్నారు. పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన పటిష్టమైన సమాజ రూపుదిద్దుకుంటుందని సూ చించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పోషణ లోపం లేని జిల్లాగా తయారు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామం మండలం జిల్లా స్థాయిలో పోషణ మాసోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించాలని తెలిపారు. స్థానికంగా లభ్యమయ్యే ఆహార పదార్థాలపై ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి పోషణ లోపాన్ని అధిగమించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ న్యూట్రిషన్ కింద పోషణ మాసోత్సవంలో గర్భిణిలు, పాలిచ్చే తల్లులకు, చిన్నారులకు బలవర్ధకమైన పోషకాహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీలో పోషణ మాసంపై ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ప్రతి అంగన్ వాడి కేంద్రంలో చిన్నారుల డేటా ఉందని గత ఆరు నెలల నుండి పర్యవేక్షించి పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పోషన్ లోపం ఉన్న చిన్నారులు గుర్తించిఆరోగ్య వంతులుగా తయారు చేయాలని ఆయన సూచించారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, కిషోర బాలికలకు పల్లి, మిల్లెట్ పట్టీలు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపీడీవో జయశ్రీ, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు జయప్రద, సరోజన, రెండు మండలాల అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు మేలు

మొదటి పేజీ తరువాయి..

పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలో మంత్రి జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1948 వ సంవత్సరంలో సెప్టెంబర్ 17న 77 సంవత్సరాల క్రితం రాచరిక పాలన నుండి తెలంగాణ ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాల దినోత్సవం గా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, ఇలాంటి మహనీయులు నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి, స్వామి రామానంద తీర్థ, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, వీరవనిత చాకలి ఐలమ్మ, ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్, ఎల్లారెడ్డి ప్రజానేతల త్యాగాలను సగర్వంగా స్మరించుకోవడం గర్వంగా ఉందన్నారు. తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజనులకు సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాలోజీ, సుద్దాల హనుమంతు, దాశరధి కృష్ణమాచార్య వంటి సాహితీ మూర్తులకు ఈ సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణం కల్పించడం ద్వారా ఇప్పటివరకు జిల్లాలో కోటి 40 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించగా 89 కోట్ల 34 లక్షల రూపాయలు మహిళలకు ఆదా చేకూర్చడం జరిగింది అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంచి నిరుపేదలకు సైతం కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి ఈ దక్కుతుందన్నారు. 500 రూపాయలకే కొత్త గ్యాస్ కనెక్షన్, కొత్త రేషన్ కార్డుల జారీ, గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిరుపేదల కలలు సహకారం అవుతున్నాయని విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. మహిళా శక్తి పథకంతో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యంగా మహిళలను వ్యాపార పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంతో శ్రీకారం చుట్టామని జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కాంటీన్, పౌల్ట్రీ, డైరీ, మీసేవ తదితర వ్యాపారాలను మహిళలకు



భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు రక్షించేందుకు ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రం కృషి చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ రెడ్డి వస్తే పాటు పలు శాఖలో ఉన్నతాధికారులు, అధికారులు అధికారులు పాల్గొన్నారు.



అప్పగించడం జరుగుతుందన్నారు. పర్యాటకరంగా అభివృద్ధితో భాగంగా రామప్ప రీజన్ సస్టెనబుల్ టూరిజం సర్క్యూట్ భాగంగా 37 కోట్ల 10 లక్షలతో ముచ్చర్ల గ్రామంలో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రసాద్ స్కీంలో భాగంగా 61 కోట్లతో గుర్తింపు పొందిన గ్రామప దేవాలయం పర్యాటక ప్రాంతం అభివృద్ధి పనులు చెప్పడం జరుగుతుంది ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో పాటు





## ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ గేమ్స్ లో జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా ఉద్యోగులు

### అభినందించిన జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ ప్రతినిధి, మేజర్ న్యూస్ (సూర్య): సెప్టెంబర్17, మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 9,10 హైదరాబాద్ లో స్పోరట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ గేమ్స్ లో జిల్లాకు చెందిన పలు శాఖలకు సంబందించిన ఉద్యోగులు వివిధ క్రీడలలో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక అయిన ఉద్యోగులను మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జ్యోతి మాట్లాడుతూ 100 మీటర్ల పరుగుపందెంలో పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగి జ్ఞానేశ్వరీ, షాట్ పుట్ విభాగంలో అటవీ శాఖ నుండి రవీందర్, 100 మీటర్ల పరుగుపందెం ఓపెన్ క్యాటగిరీ లో వైద్య శాఖ ఉద్యోగి అనిత రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాదించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారని, అదేవిధంగా బాస్కెట్ బాల్ విభాగంలో ఎస్.సి డెవలప్మెంట్ ఉద్యోగి ఎ.శ్రీనివాస్, వైద్య శాఖ ఉద్యోగులు ఎం.డి మంజూర్, కె.సునీత, విద్యాశాఖ ఉద్యోగి ఎస్. ప్రవీణ్, జాతీయ స్థాయి కి ఎంపిక కాగా, డిస్కస్ త్రో విభాగంలో అటవీ శాఖ ఉద్యోగి రవీందర్, షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో వైద్యశాఖ ఉద్యోగి డి.శైలజ, కబడ్డీ విభాగంలో విద్యాశాఖ ఉద్యోగి మాధవి, శారద(అటవీ శాఖ), సరిత (వైద్య శాఖ), ఖోఖో విభాగంలో విద్యాశాఖ ఉద్యోగి దివ్యభారతి ,రెజ్లింగ్ విభాగంలో విద్యాశాఖ ఉద్యోగి జ్యోతి, వాలీబాల్ విభాగంలో అటవీ శాఖ ఉద్యోగి కవిత, స్విమ్మింగ్ విభాగం నుండి మిషన్ భగీరథ ఉద్యోగి వి.ఎస్.శ్రీనివాస్ జాతీయ స్థాయికి ఎంపిక అయిన వారిలో ఉన్నారని తెలిపారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 17 సూర్య మెజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెంకటాపురం మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రా మెల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో 17/09/2025 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ గద్దెల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి తదనంతరం కారణజన్ముడు మన ప్రియతమ నేత భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది తర్వాత ప్రధానమంత్రి పుట్టినరోజు సందర్భంగా స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు స్థానిక డాక్టర్ తో కలిసిపండ్లు బ్రెడ్ పంచడం జరిగింది అలాగే నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా వెంకటాపురం మండలం





వీరభద్రవరం పంచాయతీ లోగల కొప్పుల సాంబయ్య బందా సురేందర్ నరేష్ యువకులు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్ మండల ప్రధాన కార్యదర్శులు నోముల శ్రీ కిషన్ సాధన పల్లి విజయ్ కుమార్ సీనియర్ నాయకులు తంగెళ్లపల్లి ప్రసాద్ జల్లికంపల లక్ష్మీపతి ఉప్పల కృష్ణమూర్తి తుమ్మ సర్వేశ్ మండల ఉపాధ్యక్షులు తోటా సతీష్ అంకాల దుర్గ మండల కార్యదర్శి రామిల్ల రాజు కుంజ నరేందర్ చిట్టెం ఈశ్వరరావు యువ మోర్చా నాయకులు ముడుంబా లోకేష్ కల్వచర్ల నవీన్ కొప్పుల సాంబయ్య బందా సురేందర్ నాగేంద్రబాబు ముత్తయ్య బి ఎం ఎస్ ఆటో యూనియన్ నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

### పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు

గణపురం రూరల్ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో బుధవారం ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా విమోచన దినోత్సవాన్ని ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి గ్రామస్థులతో కలిసి వేడుకలు నిర్వహించారు. మోడీ జన్మదిన సందర్భంగా మండల అధ్యక్షులు నవీన్ రావు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి హాజరై స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరంఆయన మాట్లాడుతూ రక్తదానం మానవత్వానికి అత్యంత పవిత్రమైన సేవ అని, ఒక బొట్టు రక్తం కూడా ఒకరి ప్రాణాన్ని కాపాడగలదని అన్నారు. అలాంటి సేవను మోడీ జన్మదినం సందర్భంగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, ప్రతి యువకుడు జీవితంలో కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు

వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 17 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని అర్ .బి గెస్ట్ హౌస్ నందు గల సిపిఐ పార్టీ దిమ్మ వద్ద సెప్టెంబర్17 విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని. సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ఆవిష్కరించారు ఆ సందర్భంగా మాట్లాడిన వారు భారతదేశంలో 1947 సంవత్సరం స్వాతంత్రం వస్తే మనతెలంగాణలో మాత్రం రాలేదని నిజాం నవాబు పరిపాలన లో ఉండగా వారి నిరంకుశ విధానాల వలన మనకు స్వాతంత్ర సిద్ధించలేదని అతని పాలనలో బడుగు బలహీన వర్గాలు పేదలు కార్మికులు కర్షకులు నిర్బంధాల గురైరని వారి నిర్బంధకాండకి వ్యతిరేకంగా పోరా టం జరిపిన పేద ప్రజల పక్షాన నిలబడ్డ సిపిఐ నిజమైన పోరాటం చేసిందని దానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి ముగ్దుమోనుద్దిన్ బద్దం ఎల్లారెడ్డి పిలుపులో భాగంగా తిరుగుబాటు జరిగి రజాకార్ల ను ఏదిరించి





నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు జరిపి పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన చరిత్ర కలిగిన సిపిఐ పార్టీదని నిజమైన పోరాటమని ఆ పోరాటంలో అసువులు బాసిన 4,500 మంది కార్మికుల ప్రాణ త్యాగం చేస్తే వచ్చిందే 1948లో 17 తారీఖున మనకు స్వాతంత్రం లభించింది అదే సందర్భంలో కేంద్రంలో అధికారంలో ఉన్న పటేల్ నాయకత్వం మన సరిహద్దులోకి వచ్చిన సైన్యం ఎదిరించలేని పరిస్థితుల్లో మీతోటే కలిసి నేనుంటాను మీతోనే ఉంటాను అనే ఒప్పందం కుదుర్చుకొనిలొంగిపోయారు నిజాం నవాబు ఈ పోరాటంలో విజయం సాధించిన కమ్యూనిస్టుల చరిత్రలను వక్రీకరించి బిజెపి పార్టీ లబ్ధి పొందాలని చూస్తుందని ఇది సరైనది కాదని ఇది కమ్యూనిస్టుల పోరాటం తోటే లభించిన విజయమని దీన్ని విలీన దినోత్సవాన్ని జరపటల్లో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఇకనైనా అధికారికంగా విజయోత్సవాలు జరిపి నిజమైన స్వాతంత్రం అందించాలని కోరారు. ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో .మండల కార్యదర్శి కట్ల రాజు. రైతు సంఘం నాయకులు గడ్డం రామకృష్ణ. సంక ఆదినారాయణ . జికృష్ణ. సర్వేశ్వరరావు .రామస్వామి. గోగు వెంకట బాబు . బొల్లే నరసింహారావు .లక్కుమల్ల సమ్మయ్య తదితర కార్యకర్త లు పాల్గొన్నారు.

సూర్య

# ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం




రాయపర్తి, సెప్టెంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం సృష్టించాయి .మండలంలోని మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించారు.మంగళవారం అర్ధరాత్రి పాఠశాల తరగతి గది ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో పూజలు నిర్వహించారు.బుధవారం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు అక్కడి సన్నివేశాని చూసి ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దీంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాచారం అందజేశారు పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు స్థానిక పోలీస్ స్టేషన్ లొ ఫిర్యాదు చేశారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.క్షుద్ర పూజలు ఎవరు చేశారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.క్షుద్ర పూజలు చేశారని పాఠశాల వర్గాలు చెబుతుంటే మరికొందరు ఇది ఆకతాయిల పని అంటూ చెప్పుకొస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలో ఇలాంటి వికృత పనులకు ఒడిగట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను కోరారు.

## అంతర్జాతీయ భాషగా హిందీకి ప్రాచుర్యం

### డీఐఈఓ డా.శ్రీధర్ సుమన్

### గీసుగొండ ప్రభుత్వ కళాశాల లో హిందీ దివస్ వేడుకలు



గీసుగొండ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)హిందీ నేర్చుకున్నవారు భారతదేశంలోనే కాక విదేశాల్లో కూడా మంచి ప్రాచుర్యం పొందవచ్చని వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. హిందీ భాషా దినోత్సవం(సెప్టెంబర్ 14) ను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గీసుగొండ లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో ప్రజల్ని జాగృతం చేసి,ఏకతాటిపై నడిపేందుకుహిందీభాష ఆనాడు ఎంతగానో దోహద పడిందన్నారు. 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 343వ అధికరణం 8వ షెడ్యూల్లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 14 నుండి15 రోజులపాటు పఖ్వాడా కార్యక్రమం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.భారతదేశంలో సుమారు 80 శాతం అనగా 140 కోట్ల ప్రజలు హిందీ భాషను మాట్లాడి అర్థం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా హిందీ భాష దినోత్సవ ప్రాముఖ్యతను, నిత్యజీవితంలో హిందీ భాష ఏ విధంగా ఉపయోగపడుతుందో ఉదాహరణలతో వివరించారు.హిందీ నేర్చుకున్నవారుఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా, అనువాదకులుగా వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు.హిందీ అంతర్జాతీయ భాషగా ప్రాముఖ్యత సంతరించుకోవడం వల్ల అమెరికా, ఆస్ట్రేలియా,రష్యా తదితర దేశాల్లో ప్రవాస భారతీయులు సాంప్రదాయిక భాషగా పిల్లలకు తప్పక నేర్పిస్తున్నారని తెలిపారు. అంతర్జాలంలో హిందీ భాషకున్న ప్రాముఖ్యత వల్ల హిందీ నేర్చుకున్నవారికి మల్టీనేషనల్ కంపెనీలు సైతం అదనపు అర్హతగా ప్రాధాన్యత కల్పిస్తున్నాయని అన్నారు. అందువల్ల హిందీనేర్చుకున్నవారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో హిందీ అధ్యాపకులు ఇష్రత్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభాదేవి, హిందీ అధ్యాపకులు ఇష్రత్,రమణాకర్, మహేందర్,తదితర నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## గోవిందరావుపేటలో...

## ప్రజా పాలన దినోత్సవం

గోవిందరావుపేట, సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్ సూర్య): మండల ప్రజా పరిషత్ కార్యాలయము గోవిందరావుపేట నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం ఎంపీడీవో మమత చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమము నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు కె. సాయి దుర్గ లక్ష్మి, ఏఇ పిఆర్ సోహైల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

రాయపర్తి, సెప్టెంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య); మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బుధవారం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కిషన్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కుచన ప్రకాశ్,ఆర్ఐ చంద్రమోహన్, ఏపీఓ కుమార్,ఏఆర్ ఐ సంధ్యారాణి,సర్వేయర్ వీరాస్వామి,మురళి, శ్రావణ్, పద్మ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## తోటి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

### వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తల బృందం సూచన



కొత్తపల్లిగోరి(రేగొండ), సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): తోటి రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాల్సిన అవసరం ఉందని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తల బృందం సూచించింది. కొత్తపల్లిగోరి మండలంలో బుధవారం నిర్వహించిన నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా వరి, పెసర పంటల విత్తన క్షేత్రాలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి సారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సందర్శనలో శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా, రైతులు తమ పొలాల్లో ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనాలను తోటి రైతులకు అందించడం ద్వారా మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.హరి, డా.వెంకట రాజకుమార్, డా.ఓం ప్రకాష్, డా.ప్రశాంత్, మండల వ్యవసాయ అధికారి సారయ్య, ఏఈఓ ప్రశాంత్, బండారి దేవేందర్ రైతులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం




పర్వతగిరి( సెప్టెంబర్ 17 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి పాఠశాలలో ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. తదనంతరం ప్రజా పాలన దినోత్సవం గొప్పతనాన్ని తెలుపుతూ , నిజాం కాలం నాటి పరిస్థితులను వివరించారు. తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిన రోజు స్వేచ్ఛా వాయువులు పెల్చినటువంటి రోజు సెప్టెంబర్ 17 అని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేశ్ బాబు మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్ల తెలంగాణ ఏర్పడిందని, అందరం ఆయన ఆశయాల బాటలో నడవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క చేతుల మీదుగా సబ్సిడీ పరికరాలు పంపిణీ



కన్నాయిగూడెం, సెప్టెంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చేతుల మీదుగా శ్రీ వెంకటేశ్వర గ్రామీణ సమైక్య కంతనపల్లికి ట్రాక్టర్ సహాయంతో నడిచే విత్తనాలు, ఎరువులు వేసే పరికరాన్ని సబ్సిడీపై అందచేశారు. ఈ యంత్రం సబ్సిడీ 25వేల రూపాయలు వ్యవసాయశాఖ నుండి నాన్ సబ్సిడీ 55వేల రూపాయలను నీతి అయోగ్ నుండి మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీ. ఎస్, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి సురేష్ కుమార్, సహాయ వ్యవసాయశాఖ అధికారి అవినాష్ వర్మ, కన్నాయిగూడెం మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్,మాజీ సర్పంచ్ కంతనపల్లి సమాఖ్య అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు, కంతనపల్లి రైతులు నల్లబోయిన పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ ఆగమన శుభాకాంక్షలు

పర్వతగిరి (సెప్టెంబర్ 17 )సూర్య న్యూస్: సిమెంట్ రంగంలో అగ్రగామిగా ఉన్న జి ఎస్ డబ్ల్యూ  సిమెంట్ కంపెనీ తరపున బెస్ట్ అమ్మకం దారులుగా ఎంపికైన బట్టుపల్లి కి చెందిన ఉమామహేశ్వర సిమెంట్స్ ప్రొప్రైటర్ సురేష్





పర్వతగిరి సత్యసాయి ట్రేడర్స్ ప్రోపరేటర్ వేణుగోపాల్ గురువారం మూడు రోజుల విదేశీ పర్యటన ముగించుకొని విచ్చేస్తున్న సందర్భంగా కుటుంబ సభ్యులు అభిమానులు శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర ప్రొప్రైటర్ సురేష్ మాట్లాడుతూ నాలుగు రోజులు థాయి లాండ్ దేశంలోని పుకెట్ సందర్శించినట్లు తెలిపారు. దేశంలోనే నాణ్యతమైన సిమెంటును గృహ నిర్మాణ వినియోగదారులకు అందించడంలో జెఎస్డబ్ల్యు సిమెంట్ ముందున్నట్లు తెలిపారు.



## భారత దేశాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నేత మోడీ

రాయపర్తి,సెప్టెంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య): భారత దేశ చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పిన నేత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్ రెడ్డి,వర్ధన్నపేట మాజి ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు,బీజేపీ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ మండల అద్యక్షుడు నూనే అనిల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం లో ముఖ్య అతిథులుగా వారు  పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు.ప్రపంచ దేశాలే కాకుండా చంద్ర మండలం వెళ్లి అక్కడ విశ్వ కేంద్రాన్ని స్థాపించాడని అన్నారు.దేశం కోసం కుటుంబాన్ని సైతం త్యాగం చేశాడని అన్నారు.భారత దేశాన్ని ప్రపంచం లోనే అగ్ర రాజ్యంగా మార్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.నరేంద్ర మోడీ జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.మోడీ నాయకత్వం దేశానికి శ్రీ రామ రక్ష అని అన్నారు.మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 నుండి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో బీజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్,జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్లకొండ రవి,బిజెపి జిల్లా నాయకులు గడ్డం నరేందర్,కనిగంటి కృష్ణారెడ్డి,శ్రీరాముల మురళి మనోహర్,యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్,మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మల అనిల్,మందపురి రాజు,మండల మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, జిల్లా అధికార ప్రతినిధి యువ మోర్చా పెండ్యాల గణేష్,మండల ఉపాధ్యక్షులు గోరంట్ల ప్రభాకర్, మునావత్ భద్రు చిర నాగరాజు,మండల కార్యదర్శి చిర్ర శరత్, కొంగ అశోక్, వాసం ప్రశాంత్,సోడియ సురేష్,నేతావత్ నరేష్,యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్,జక్కుల సందీప్ యాదవ్,రసాల రాకేష్, ముత్యాల అనిల్, భాషబోయిన దామోదర్, రాకేష్,సిద్దు, అజయ్  పాల్గొన్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ళ శాంతికుమార్**

**సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్**

**చరిత్ర వక్రీకరిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్లపై విమర్శలు**

**సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో రూపిరెడ్డిపల్లెలో కార్యక్రమం**

రేగొండ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ల శాంతి కుమార్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రేగొండ మండల సమితి ఆధ్వర్యంలో రూపిరెడ్డిపల్లె గ్రామంలోని పంచగిరి చాందయ్య స్థూపం వద్ద కార్యక్రమం నిర్వహించారు. పెంట రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకుడు గుంటి చంద్రమౌళి స్థూపానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి శాంతికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ





రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తికోసం, బానిస సంకెళ్ల విముక్తికోసం సాగిందని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, తెలంగాణ మాత్రం నైజాం నవాబ్ కబంధహస్తాల్లోనే ఉండిపోయిందన్నారు. సామంతరాజులు గ్రామాల్లో దాడులు చేసి, రైతుల వద్ద పన్నులు వసూలు చేసి ప్రజలను దోపిడీ చేయగా, అప్పుడు కమ్యూనిస్టు నాయకులు రావినారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్దూం మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ప్రజలు పోరాటానికి సిద్ధమయ్యారన్నారు. ఈ పోరాటంలో లక్షలాది మంది పాల్గొని పదివేల గ్రామాలను విముక్తి చేయగా, కమ్యూనిస్టులలో 4 వేల మంది ప్రాణాలు అర్పించారని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం చరిత్రను వక్రీకరించే బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రయత్నాలను శాంతికుమార్ ఖండించారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి రాబోయే తరాలకు ప్రభుత్వాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వం నక్సలైట్లను అణచివేస్తూ, మరోవైపు ఆదివాసి గిరిజనుల హక్కులను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తోందన్నారు. ఈ తరుణంలో అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకమై, బడుగు బలహీన వర్గాల, ఆదివాసి గిరిజనుల పక్షాన ఒకే వేదికగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు రాజేందర్, బొట్ల చంద్రమౌళి, నాగేల్లి బిక్షపతి, చక్రపాని, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితమే..

# తెలంగాణకు నిజమైన విమోచనం

### భాజపా మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్

### రేగొండలో భాజపా ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

### అనంతరం ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు







రేగొండ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణకు నిజమైన విమోచనం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితమేనని భాజపా మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం (సెప్టెంబర్ 17) ఆయన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రేగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆనాటి నిజాం సర్కారు తెలంగాణ ప్రజలపై ఎన్నో అణచివేతలు, అరాచకాలు జరిపిందని, సామాన్య ప్రజలను కాల్చి చంపడం, మహిళల పట్ల అవమానకరంగా ప్రవర్తించడం, నగ్నంగా బతుకమ్మలు ఆడించడం వంటి ఘోర సంఘటనలు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. కాగా. ఇలాంటి పరిస్థితుల నుంచి తెలంగాణను విముక్తి చేయడానికి అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ రజాకార్లను అణచివేసి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని, దాని ఫలితంగానే తెలంగాణకు నిజమైన విమోచనం లభించిందని గుర్తుచేశారు.



### ఘనంగా ప్రధాని మోడీ 75వ జన్మదిన వేడుకలు :

మండల కేంద్రంలో భాజపా మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలోని 140 కోట్ల ప్రజలే తన కుటుంబం అని భావించి సబ్ కా సాత్, సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో ప్రపంచంలో భారతదేశంని అన్ని రంగాల్లో అగ్రస్థాయికి తీసుకువెళ్ళడమే ధ్యేయంగా మోడీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా నాయకులు మెత్కుపెల్లి బుచ్చిరెడ్డి, గన్రెడ్డి లింగారెడ్డి, కురాకుల మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి తుర్పాటి మల్లేష్, మండల నాయకులు సాదు దేవేందర్, సాంబరెడ్డి, మామిడిశెట్టి రాజు, బీజేవైయం జిల్లా నాయకులు మాత శంకర్, బూత్ అధ్యక్షులు మాచెర్ల రఘు, చల్ల విక్రమ్, అంబటి రాజు, అనుము కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంటల నమోదు వేగవంతం చెయ్యాలి

### నెల దాటిన పంటలపై నానో యూరియా స్ప్రే చెయ్యాలి

### జిల్లా వ్యవసాయ అధికారి - అనురాధ



గీసుగొండ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ పర్యటించి పాక్స్, ఎలుకుర్తి వద్ద ఎరువుల అమ్మకపు రికారడ్స్ తనిఖీ చేసి గోదామును పరిశీలించారు.డీలర్స్,సీఈవో లు ఇన్వాయిస్ ఫైల్,స్టాక్ రిజిస్టర్,బిల్లు బుక్స్ ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని,ప్రతీ సేల్స్ ఆరోగ్య దీపిక కారడ్స్ పై రాసి ఈపాస్ తోనే చెయ్యాలన్నారు.అనంతరం ఎలుకుర్తి కి చెందిన రైతు దుమాల రాజుకు చెందిన పూత దశలోఉన్న పత్తి పంటపై నానో యూరియా మరియు సాగరిక గోల్ ( పొటాష్ -14%) కలిపి స్ప్రే చేపించారు.పూత,కాత దశలో వున్న పత్తి పంటకు గుళికల రూపంలోఉన్న యూరియా బదులుగా ద్రవరూప నానో యూరియా స్ప్రే చెయ్యాలన్నారు.దీనితో పాటు నానో పొటాష్ /సాగరిక గోల్ కలిపి స్ప్రే చేస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు.వరి పొలాలువున్న రైతులు మాత్రమే ఈ సమయంలో గుళికల యూరియా వాడుకోవాలన్నారు. నీళ్ల తీసి బురుద పొలంలో యూరియా గుళికలు చళ్ళితే వరి పంటకు నత్రజని సరిగ్గా అందుతుందన్నారు.తర్వాత ఎలుకుర్తి,మచ్చాపూర్, హార్జ్యతండా గ్రామాల్లో ఏ ఈ ఓలు చేస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే డిసిఎస్ ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పంటల నమోదు కార్యక్రమం వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఖచ్చితమైన పంటల నమోదు జరిగితే వివిధ పంటల కోత సమయం,దిగుబడి స్థాయి,మార్కెటింగ్ సన్నాహ సమయం సరిగ్గా అంచనా వేయబడుతుందని, అనుకోని పరిస్థితుల్లో పంట నష్టం జరిగితే వెనువెంటనే అంచనాలు సిద్ధంగా చెయ్యడానికి ఈ డేటా ఉపయోగపడుతుంది అని అన్నారు.ఈ క్షేత్ర పర్యటనలో ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు,ఏఈఓలు పి. స్మిత(ఎలుకుర్తి క్లస్టర్),కె.రజిని(గీసుగొండ క్లస్టర్) కార్యక్రమంలో పాక్స్ ఎలుకుర్తి చైర్మన్ మోహన్ రెడ్డి, సీఈవో సాంబశివుడు, ఫర్టిలైజర్ డీలర్స్, రైతులు పాల్గొన్నారు.



### మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో

# స్వచ్ఛ ప్రతిజ్ఞ




పర్వతగిరి (సెప్టెంబర్ 17) సూర్య న్యూస్: సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛ సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయం సూపరింటెండెంట్ రూపేష్ ఏపీఓ సుశీల్ కుమార్, ఏపిఎం ఈసి రాజు, ఉపాధి హామీ సిబ్బంది,మండల కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, మండల సమాఖ్య ప్రతినిధులు మరియు సిబ్బంది, అంగన్వాడీ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

## - మంత్రాల నేపంతో హత్య చేసినట్లు నిర్ధారించిన పోలీసులు




**నెల్లికుదురు సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్(సూర్య)** మండల కేంద్రంలో ఇటీవలేమృతి చెందిన వీరగానీ రాధమ్మ కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి కృష్ణ కిషోర్ తెలిపారు.బుధవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి కృష్ణ కిషోర్ మాట్లాడుతూఅప్లికేషన్ దర్యాప్తు చేయడంతోరాధమ్మ బంధువులైనటువంటి వీరగాని ఉప్పలయ్యకు గత కొన్ని రోజులుగా ఆరోగ్యం భాగుండగా పోవడం,ఏ పని చేసినా కలిసి రాకపోవడంతో రాధమ్మ తనకు మంత్రాలు చేసిందని ఎలాగైనా తనను చంపుతాననిగత కొద్ది రోజులుగా తన తమ్ముడైనవీరగాని మహేష్ తో చెప్పడంతో తాను సరే అని ఇద్దరు కలిసిఇనుప రాడ్ తీసుకొని తలపై గట్టిగా కొట్టి చేదబావిలో పడవేసినట్లు నిందితులు ఒప్పుకున్నారని అన్నారు.నిందితులు ఉప్పలయ్య,మహేష్ లవద్ద రెండు ఫోన్లు ఒకటి పల్సర్ బైకు స్వాధీన పరుచుకున్నారని, నిందితులకు దువ్వరాజు పారి పోవడానికి సహకరించినట్లు తెలిపారు.తప్పు చేసిన వారు తప్పుకు సహకరించిన వారు కూడా శిక్షకు అర్హులైనని ముగ్గురిని అరెస్టు చేసిన తొరూరు సిఐ గణేష్, ఎస్సై రమేష్ బాబులను డి.ఎస్.పి అభినందించారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది శంకరయ్య, రవీందర్, సత్య నారాయణ, పిసిలు యాకయ్య, సుధీర్ ఉన్నారు.




# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

## - జాతీయ జెండా ఆవిష్కరించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాస్ రెడ్డి



**ఆత్మకూరు, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య) :** ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎమ్. శ్రీనివాస్ రెడ్డి మండల కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక అధికారి హోదాలో ఆత్మకూరు గ్రామపంచాయతీ ఆవరణలో కూడా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సెప్టెంబర్ 17 ప్రత్యేకతను వివరించి ప్రజా పాలనలోని ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎమ్. శ్వేత, ఏపీవో రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, గ్రామ ప్రచార కార్యదర్శి అల్వాల రవి, జిన్నా వెంకటరమణారెడ్డి, లైబ్రేరియన్ అనిత, విజయలక్ష్మి, బిల్ కలెక్టర్ వడ్డేపల్లి రాంబాబు, పారిశుద్ధ కార్మికులు పెరుమాండ్ల రాజు, పరికి నరసింహస్వామి, పరికి పద్మ, నాగెల్లి రమ, కొమ్ముల ప్రసన్న బేబీ, గనిపాక శ్రీనివాస్, సంగె పైడిద్ద, పంపు ఆపరేటర్ ఉప్పుల రవీ, పరికి కుమారస్వామి, మంద కిషన్, తనుగుల బాబు, తనుగుల బండి రాజు, జన్ను ప్రమీల, తనుగుల వీరస్వామి, బొల్లెస్వామి ప్రముఖులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

## - జాతీయ జెండా ఆవిష్కరించిన మండల అధికారులు



**నెల్లికుదురుసెప్టెంబర్17, మేజర్ న్యూస్ (సూర్య)** ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో సిహెచ్ నరేష్, ఎంపీడీవో కార్యాలయంలో మండలపరిషత్ అభివృద్ధిఅధికారి సింగారపు కుమార్,పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ బాబుజాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు వేరువేరుగా మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ప్రత్యేకతను వివరించి ప్రజా పాలన లోని ప్రాముఖ్యతను తెలియజేశారు. వారితో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**ఆత్మకూరు సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):** బుధవారం సెప్టెంబరు 17 ప్రజా పాలన దినోత్సవాన్ని మండల తహశిల్దారు ఎన్. జగన్ మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహశిల్దారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే కేవలం ప్రభుత్వ పాలన కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో నడిచే సమగ్ర పరిపాలన అని అన్నారు. ప్రజలు చట్టాలను గౌరవించి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుంటేనే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు."ప్రజల సక్రమమైన భాగస్వామ్యం ఉంటేనే పాలన పారదర్శకంగా, సమర్థవంతంగా ఉంటుంది. ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రజాస్వామ్యం బలపడటానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి" అని తహశిల్దారు ఎన్. జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ భాస్కర మూర్తి , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం- జెండా ఆవిష్కరణ కార్యక్రమం

## - విద్యార్థులు సమాజంలో చైతన్యవంతులైన పౌరులుగా ఎదగాలి

## - జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ పుల్ల నిర్మలా కుమారి



**ఆత్మకూరు సెప్టెంబరు 17, మేజర్ న్యూస్ (సూర్య):** బుధవారం సెప్టెంబర్ 17 ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ (జెడ్.పి.హెచ్.ఎస్) లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పుల్లా నిర్మలా కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజా పాలన ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.హెడ్ మాస్టర్ పి. నిర్మల కుమారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బలపడేందుకు ప్రజా పాలన దినోత్సవం ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తుందని, విద్యార్థులు సమాజంలో చైతన్యవంతులైన పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది

## - హెచ్ఎం బండారు నరేందర్



**కేసముద్రం,సెప్టెంబర్ 17:** దాతల సహకారం మరువలేనిదని కల్వాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అన్నారు. కేసముద్రం మండలం గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకు దాతలు రాంరెడ్డి,బాసు షూస్ అందజేయగా,వేణు టై, బెల్టులు, రామచంద్రు టీషర్ట్స్ ,ప్యాంట్లు అందజేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ.. సేవా భావంతో విద్యార్థులకు రూ.20 వేల విలువైన షూస్,టై,బెల్టులు,టీషర్ట్స్, ప్యాంట్లు అందజేసిన దాతలు రాంరెడ్డి,బాసు, వేణు,రామచంద్రు పలువురికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, ఉపాధ్యాయురాలు అశ్విని, పంచాయతీ కార్యదర్శి మధు నాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్దలు పాల్గొన్నారు.

# లంబాడీల ఆత్మగౌరవ మహార్యాలీకి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి



**బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 17:** బయ్యారం మండల కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు భూక్యా రవి నాయక్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ తెలంగాణ లంబాడీల రిజర్వేషన్ మూలలను శంకించే విధంగా జరుగుతున్న దుష్ప్రచారాలను అడ్డుకట్ట వేస్తూ, మన రిజర్వేషన్ మనమే పరిరక్షిస్తు బావితరాలకి అందించేలా ఒక రక్షణ కవచంలా ఏర్పడి ఐక్యత చాటాలని తెలుపుతు లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాల పురిటి గడ్డ మానుకోటలో జరిగే లంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీ లంబాడీల సింహా గర్జన మహా సభను జయప్రదం చేయండి. లంబాడీల అడ్డ, తెలంగాణ ఉద్యమాల పురిటి గడ్డ మన మానుకోట గడ్డ కి రాష్ట్రం నలుమూలల నుండి లంబాడీ బిడ్డలు వేలాదిగా తరలి వచ్చి జాతి ఐక్యత చాటాలని ప్రతి ఒక్కరికీ ఇదే మా ప్రత్యేక ఆహ్వానం.జాతికి వచ్చిన సంక్లిష్ట పరిస్థితులను ఎవరు కూడా వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసము, స్వంత లబ్ధి కోసము, నాయకులుగా ఎదగడం కోసం కాకుండా, ఎటువంటి రాజకీయాలకు తావివ్వకుండా కేవలం జాతి భవిష్యత్ తరాలకు ఎస్టి రిజర్వేషన్ పరిరక్షనకై పాటుపడాలని, కేవలం ఆ దిశగా మాత్రమే అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి తండా నుంచి ప్రతి ఒక్క లంబాడి బిడ్డ విధిగా బాధ్యతగా తప్పక హాజరై మన సత్తా ఏంటో చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మానుకోట జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్,అనిల్,స్వామి, శ్రీకాంత్, నరేష్, చంటి, సక్రు, మంత్రియా,కళ్యాణ్, రాము, రంగియా, కోట,చరణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులకు జోహార్లు



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 17:** నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి, బానిసత్వానికి, పెట్టి సాకిరికి, భూస్వాములకు, జాగీర్దార్లకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ సాయుధ పోరాటం హైదరాబాద్ సంస్థానంలో విముక్తి కొరకు సాగింది.ఆ క్రమంలో వేలాదిమంది పోరాట యోధులు తమ ప్రాణాలను అర్పించారని,హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్ లో భాగస్వామ్యం చేస్తున్న క్రమంలో సుమారు 3000 మంది ఉద్యమకారులను హత్య చేసి విలీనం చేసిందని, ఇంతమందిని అతికిరాతకంగా హత్య చేసి విలీనం చేయడం అంటే అది ముమ్మాటికి విద్రోహం అవుతుంది తప్ప విలీనం గాని, విమోచనము గాని కాదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు, మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం అన్నారు. స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద విద్రోహ దినంగా పాటిస్తూ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భూక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం నెత్తురు చిందిన చరిత్ర మహత్తర తెలంగాణ సాయుధ పోరాటానిదని,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా తెలంగాణలో 3 వేల గ్రామాలు విముక్తిని పొందాయని,10 లక్షల ఎకరాల భూములను నిరుపేద ప్రజలు దున్నుకున్నారని తెలిపారు. పోరాటంలో వేలాది మంది ఉద్యమకారులను మరతుపాకులతో కాల్చి వేసిందన్నారు.తెలంగాణ మట్టి మొత్తం నెత్తుటి ముద్దయ్యిందని అన్నారు.కానీ నాటి వీరోచిత పోరాటానికి తిలోదకాలిచ్చి కొంత మంది ఉద్యమకారులు తెలంగాణకు విమోచన వచ్చిందని, విముక్తి లభించిందని వక్రభాష్యాలు చెబుతున్నారని,మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను నిర్మించుకున్న నేడు దోపిడీకి గురవుతునే వున్నాయని,నాడు పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు దొరల పాలైందన్నారు. నాడు కొట్లాడి సాధించుకున్న 10 లక్షల ఎకరాల భూములు తిరిగి దొరల పాలవుతుందన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు పాలనకు తెరలేపిందని,బీజేపీ,ఆర్ఆర్ఎస్ ఈ పోరాటాన్ని హిందూ-ముస్లింల మధ్య జరిగిన మత యుద్ధంగా చరిత్రను తప్పుగా చూపిస్తోందని, మతోన్మాద శక్తులు చేసే ఈ దుష్ప్రచారాన్ని నేటి తెలంగాణ ప్రజలు, కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వామికవాదులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు తుడు వీరభద్రం,ఇఫ్ట్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏపూరి వీరభద్రం,ఏఐకేఎమ్ఎస్ జిల్లా నాయకులు రామచంద్రుల మురళి,పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు బొల్లం సోమక్క, పార్టీ నాయకులు నేతకాని రాకేష్, వీరబోయిన ఐలయ్య, జెర్రిపోతుల బుచ్చయ్య, కొదుమూరి నాగేశ్వరరావు, కూనూరి యుగంధర్, కోయిల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలి



**బయ్యారం మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 17:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా బయ్యారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ బయ్యారం మండలం కార్యదర్శి సారిక శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో తిరుగుబాటు బావుటను ఎగురవేసి, భూస్వాముల కబంధ హస్తాలలో ఉన్న లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచి, మట్టి మనుషులకు తిరుగుబాటును నేర్పించిన ఘనత కమ్యూనిస్టు పార్టీదే అన్నారు. సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి,నాటి పోరాటంలో అమరులైన వీరుల స్మారక కేంద్రాలను ఏర్పాటుచేసి, సెప్టెంబర్ 17 విలీనదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాదెండ్ల పద్మ,మందనపు రాజు,కలింగ రెడ్డి, గంగర బోయిన రాజు,లక్ష్మి,గౌరమ్మ, మల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం

### - జాతీయ జెండా ఆవిష్కరించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొండబోయిన సంపత్ యాదవ్



లింగాల ఘణపురం సెప్టెంబర్ 17 ( మేజర్ న్యూస్ సూర్య ) :లింగాల ఘణపురం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది, అదే విధంగా ప్రియతమా నాయకులు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన సందర్బంగా ప్రభుత్వ హాస్పిటల్ మరియు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అరటి పండ్లు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చౌదరిపల్లి సతీష్, కేమిడి నాగరాజు,ప్రధాన కార్యదర్శి సందీప్, జుట్టు యాకుబ్,కేమిడి సందీప్,నాగరాజు, మల్లేష్, సాయికుమార్, కార్తీక్, మచ్చగిరి, ఆంజనేయులు, నవీన్, ప్రశాంత్,ఆకుల రవి, సురేందర్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 17.** మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం మండలం కేంద్రంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మండల ఉపాధ్యక్షురాలు నద్దునూరి మంగమ్మ ఆధ్వర్యంలో నాయిని శ్రీనివాస్ కేక్ కట్ చేసి నరేంద్ర మోడీకీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మండల ప్రధాన కార్యదర్శి ఊకే రామ్మూర్తి,పోలేభోయిన నరేష్, జేర్రిపోతుల శ్రీను,కార్యదర్శులు దేరంగుల రాంబాబు, ఆడపు జై ప్రసాద్,వన్నం రామారావు,మోకాల విశ్వేశ్వర రావు,బిజ్జాకనకయ్య,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు కురియాల చంద్రయ్య,ఎస్టీ మోర్చా అధ్యక్షులు లూనావత్ శ్రీను,ధరావత్ వినోద్,జరుపుల వినోద్,దిద్ది వీరబాబు, మేడ ఉపేంద్ర,ఆకుల వెంకటేశ్వర్లు, గాంధీ మోహన్,చారి, నరేష్ పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం



**పాలకుర్తి సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ పాలకుర్తి రాజీవ్ చౌరస్తా లో జరిగింది. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాలకుర్తి దేవరుప్పుల కొడకండ్ల మండలాల కార్యకర్తలు పాల్గొన్న సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం అని, నిజాం రజాకార్ల నిరంకుశ పాలన అంతమై తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు అని, పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్ రావు దొర పాలన అంతమై దాదాపు రెండేళ్లు దగ్గరికొచ్చిందని కానీ పాలకుర్తి నియోజకవర్గంలో దొరల పాలన పోయి దొరసాని పాలన వచ్చిందని, నియోజకవర్గ ప్రజలకు ఇంకా స్వేచ్ఛ లభించలేదని,ఇంకా భానిస బ్రతుకు పోలేదని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఈదొర దొరసాని పాలన నుండి విముక్తి కల్పించేందుకు బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన వారిని అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని కొనియాడారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ పురోగతి సాధిస్తోంది అని, నరేంద్ర మోడీ నాయకత్వమే ఈ దేశానికి శ్రీరామరక్ష అని తెలిపారు.కరోనా విపత్తు వేళా ప్రపంచం మొత్తం అతలాకుతలం అయితే ప్రపంచం మొత్తం కరోనా నివారణ మందులు అందించి భారత్ ను విశ్వ గురువు స్థానం లో నిలిపారు అని కొనియాడారు.మోడీ జన్మదినం సెప్టెంబర్ 17నుండి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఈకార్యక్రమంలో బీజేపి పాలకుర్తి మండలం అద్యక్షుడు మారం రవికుమార్, నాయకులు దొంగరి మహేందర్,కన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్, కార్యదర్శి దుంపల సంపత్,కమ్మగాని శ్రీకాంత్ , మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్ ,సొసైటి డైరెక్టర్ ఈర్ల రాజు,పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్,మచ్చ సునీల్,బోనగిరి శ్రీనివాస్,గుడికందుల సోమేశ్వర్, శ్రీను నాయక్,గణగాని రాజు,నర్సింహ చారీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**పాలకుర్తి సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):** సెప్టెంబరు 17 ప్రజా పాలన దినోత్సవాన్ని పాలకుర్తి మండల తహసీల్దార్ మోర నాగేశ్వర చారీ జాతీయ జెండాను ఆవిష్కరించి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ నాగేశ్వర చారీ మాట్లాడుతూ ప్రజా పాలన అంటే కేవలం ప్రభుత్వ పాలన కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో నడిచే సమగ్ర పరిపాలన అని అన్నారు. ప్రజలు చట్టాలను గౌరవించి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుంటేనే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు."ప్రజల సక్రమమైన భాగస్వామ్యం ఉంటేనే పాలన పారదర్శకంగా, సమర్థవంతంగా ఉంటుంది. ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రజాస్వామ్యం బలపడటానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయబ్ తహసిల్దార్ సదానందం, ఆర్ ఐ లు నర్సింహా నాయక్, రాకేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్మన్





**కొడకండ్ల,సెప్టెంబర్17 మేజర్ న్యూస్ (సూర్య)** జాతీయ జెండాను ఆవిష్కరించిన సందర్భంగావారు మాట్లాడుతూ.1948 సెప్టెంబర్ 17న రాచరిక పాలన అంతమై ప్రజాస్వామ్య ప్రస్థానం మొదలైందని అన్నారు.

తెలంగాణ ప్రజల బానిస సంకెళ్లు తెంచిన చారిత్రక ఘట్టం సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైందని అన్నారు గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం లోనూ రాచరిక పాలనే కొనసాగిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రాచరిక పాలన అంతమై ప్రజాపాలన మొదలైందని అన్నారు. ఈ శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో వైఎస్ చైర్మన్ ఈ రెంటిసాయి కృష్ణ, డైరెక్టర్లు దేశగాని నాగరాజు, వలభోజు రమేష్, నారెడ్డి వెంకట్ రెడ్డి,నల్ల సత్యనారాయణ, బత్తుల వెంకన్న, గిరిగాని క్రాంతి కుమార్, నామాల ఈదయ్య, కొడకండ్ల మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు తుడి యుగేందర్ రెడ్డి,కప్పల రంగయ్య, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం



**పాలకుర్తి సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలోని ఓంకారేశ్వర స్వామి ఆలయంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా పాలకుర్తి పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, యజ్ఞ మహోత్సవం ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ,అర్చకులు ఆచార్య వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య,పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ముత్తోజు రాజు, ప్రధాన కార్యదర్శి కడార్ల భానుచందర్, శ్రీపాద ఉప్పలాచారి,రామగిరి దామోదర్, కందుకూరి రాజేంద్ర చారి,నంగునూరి వెంకటేశ్వర్లు,శ్రీపాద శ్రీరాములు, నంగునూరి సత్యం,విశ్వనాధుల మోహనా చారి,పెందోట రవీంద్ర చారి,ముత్తోజు రాము,శ్రీపాద సోమేశ్వర చారి,రామగిరి నాగరాజు, అరేంద్ర అరవింద్, మారోజు బిక్షపతి, సోమరత్నం, పానుగంటి.శివ తేజా తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ బాలికల పాఠశాలలో ఘనంగా హిందీ దివస్



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం హిందీ దివస్ ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందీ భాష ప్రాముఖ్యత, ఔన్నత్యం గురించి విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. హిందీ భాష దేశ సమైక్యతను కాపాడే భాష అని, విద్యార్థులకు హిందీ భాషపై పట్టు ఉండాలని ఎంఈఓ సునీత రాణి అన్నారు. ఇందులో పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా, జిల్లా అధ్యక్షుడు అలీ, ప్రధానోపాధ్యాయురాలు పుల్ల ప్రభావతి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ ను కలిసిన ఎమ్మెల్యే



**పాలకుర్తి సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ టిపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ టిపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలంలో పార్టీని బలోపేతం చేయడానికి చేసిన కృషి అభినంద నీయమై ందని, అన్ని వర్గాల నాయకులను సమన్వయం చేస్తూ పార్టీని గెలుపు దిశగా నడిపిస్తున్న తీరు ప్రతి కార్యకర్తకు నమ్మకం కలిగిస్తోందని,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించడంలో ఆయన నాయకత్వం కీలక మవుతుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మహేష్ గౌడ్ గారి తపన అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత పార్టీకి కొత్త జోష్ వచ్చిందని, కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగిందని,జిల్లా నుండి రాష్ట్రస్థాయి వరకు ఆయన అందరినీ సమానంగా చూసుకుంటూ ముందుకు నడిపిస్తున్న తీరు ప్రశంసనీయమని,ముఖ్యంగా కింది స్థాయి కార్యకర్తలకు తగిన గౌరవం ఇస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయడం విశేషమని,ఆయన నాయకత్వం వల్ల తెలంగాణ కాంగ్రెస్ మరింత బలపడుతుందని నమ్మకం ఉందని అన్నారు.

# ఆదివాసీ సంస్కృతి సంప్రదాయలు వర్ధిల్లాలి

## - ఘనంగా ఆదివాసీల కొత్తల (పెద్దల) పండుగ
## - తుడుం దెబ్బ దొర పటేళ్ళు ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు






**కొత్తగూడ,సెప్టెంబర్ 17(మేజర్ న్యూస్ (సూర్య).** మండలకేంద్రంలోని వివిధ గిరిజన గ్రామాల్లో ఆదివాసీ కొత్తల(పెద్దల) పండుగను గాంధీనగర్ లో ఉన్న సమ్మక్క-సారాలమ్మ గుడి వద్ద గ్రామస్తులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కొత్తగూడ లో ఉన్న కుంద్రం భీం విగ్రహం వద్ద భీం, రాంజీ గోండ్ లకు పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. అనంతరం గాంధీనగర్ లో ఉన్న సమ్మక్కసారలమ్మ గుడి ప్రాంగణంలో పూజారి మద్దెల రాంబాబు ఆదివాసీ సాంస్కృతి, సంప్రదాయలు, ఆచార, కట్టు బాట్ల తో పూజలు చేసి కొత్త వెన్నులను అమ్మ వారి గద్దెల వద్ద తోరణలు కట్టి మొక్కులు చెల్లించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు, లక్ష్మి నారాయణ (డీలర్), మాజీ సర్పంచ్ రణధీర్,తుడుం దెబ్బ నాయకులు రాము, సంజీవ్ రావు, నర్సింగ రావు, సందీప్ దొర, సారయ్య, జంపయ్య, డా. రమేష్, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు లక్ష్మీ నారాయణ తుడుం దెబ్బ, ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదివాసీల కొత్తల( పెద్దల )పండుగ

**గూడూరు సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య):** మండలంలోని సమీ అటవీ ప్రాంతంలో బుధవారం రోజున ఆదివాసీల పెద్దల పండుగ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివాసీల గ్రామ దొర పొడుగు కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉత్తర కార్తె మొదటి పాదంలో బుధవారం రోజున ఆదివాసీలు సంస్కృతి సంప్రదాయాలతో కొత్తల పెద్దల పండుగను నిర్వహిస్తారని ఈ పండుగ పకృతి అనుబంధంగానే జరుపుకునే ఈ పండగపై అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసీలు ఆచార వ్యవహారాలుతో కొనసాగిస్తారని బుధవారం రోజున గూడూరు గ్రామంలో ఆదివాసీలు అడవి ప్రాంతంలో వనదేవతలకు దేవదూప నైవేద్యము ప్రకృతి పరంగా ఆదివాసీల తొలిసారిగా పండిన పంటను దేవతలకు సమర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పటేల్ చాపల నాగయ్య, వడ్డే పూజారి దారం స్వామి, కుల పెద్దలు అయిలబోయిన వీరయ్య, పూనెం సమ్మయ్య, ముయ్యబోయిన వెంకన్న, బత్తుల శ్రీనివాస్, పెనక ప్రభాకర్,కాక నరసయ్య, ఓకే లక్ష్మయ్య, కొట్టెం వీరస్వామి, కొట్టెం రవి,కొట్టెం శ్రీను, చాపల లక్ష్మీనరసు, మేడ వెంకన్న,వాసం ఎర్రయ్య, మోకాల వెంకన్న, పెనక వెంకటయ్య, దారం వెంకటేశ్వర్లు, యువకులు వాసం కిరణ్,పొనక ప్రశాంత్, సోలం సందీప్,పొనక హరి,తాటి రాం బాబు, అల్లం శరత్, గొప్ప కార్తీక్,జోగ సాయి ఆది వాసి మహిళలు పొడుగు ముత్తమ్మ, వాసం భాగ్య మ్మ, పొనక లక్ష్మి, ముయ్యబోయిన కమల,బత్తుల రమ, సుభద్ర,మోకాళ్ళ సులోచన, కాక సుభద్ర, చాపల వెంకటలక్ష్మి, కొట్టెంసుజాత, పాల్గొన్నారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్మన్



**పాలకుర్తి సెప్టెంబర్17 మేజర్ న్యూస్ (సూర్య)** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పాలకుర్తి చాకలి ఐలమ్మ మార్కెట్ లో మార్కెట్ చైర్మన్ లావుడ్య మంజుల జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల బానిస సంకెళ్లు తెంచిన చారిత్రక ఘట్టం సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రాచరిక పాలన అంతమై ప్రజాపాలన మొదలైందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి,పాలకవర్గ సభ్యులు పసులాది చిన్న యాకయ్య, గంగాపురం స్వామి, అయిలబెల్లి విజయకుమార్, దుబ్బ యాకయ్య, దేవరాయ వెంకన్న, బానోత్ రమేష్ మహమ్మద్ నజీర్, గణపురం నర్సయ్య,నంగునూరి సోమేశ్వర్, జేఎంఎస్ విజయ్ కుమార్,మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్నాక్స్ అందజేసిన మార్కెట్ చైర్మన్



**కేసముద్రం, సెప్టెంబర్ 17:** కేసముద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి బుధవారం కల్వల ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు సాయంత్రం, ఉదయం ప్రత్యేక తరగతుల నిర్వహణలో భాగంగా రూ.3 వేల విలువైన స్నాక్స్ అల్పాహారము అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకు లు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కల్వల స్కూల్ విద్యార్థులు బాగా చదివి త్రిబుల్ ఐటీ సీట్లు సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని 10వ తరగతిలో మంచి మార్కులు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్,గండి బబ్బి,ఉపాధ్యాయులు ఆర్ ఏకాంబరం, బి. సత్యనారాయణ,టి. సదానందం, వి నాగేందర్, ఆర్ బిక్షపతి, ఎం. యాకాంబరం, వి. రాజేంద్ర చారి, బి.బాల షో రెడ్డి, ఎండి జుబేర్ అలీ, కే పార్వతి, కొడారి రాములు, ఎం శ్రీనివాస్, వి రాము, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, జి. నాగరాజు,ఏ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియా ప్రతి రైతుకు అందే విధంగా కృషి చేస్తున్నాం

## - రైతులు అధైర్య పడవద్దు
## - మండల తహశీల్దార్ నాగరాజు



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 17.** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో రైతు సహ కార సంఘం ఉప కేంద్రంలో తహశీల్దార్ నాగరాజు ,వ్యవసాయ మండల అధికారి కే.రాజు ఆధ్వర్యంలో రైతులకు సూమారుగా 15 టన్నుల యూరియాయా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో భూమి ఉన్న ప్రతి రైతుకు పట్టా ఉన్నా,లేకున్నా,రైతులందరికీ యూరియా అందించాలని, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు,అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ యూరియా దిగుమతి చేసుకుంటూ ,మండలంలోని ప్రతి రైతుకు యూరియా అందే విధంగా కృషి చేస్తున్నామని మండల తాహశీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి,ఇతర పోలీస్,పంచాయతీకార్యదర్శులు,సొసైటి సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోడీ 75వ జన్మదిన వేడుకలు



**కేసముద్రం ,సెప్టెంబరు 17:** భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను పొట్టి శ్రీరాములు సెంటర్ లో భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేసముద్రం పట్టణంలోని ప్రధాన కూడలిలో బారీ కటౌట్లను పెట్టి మండల శాఖ తరుపున శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భం గా అభిమానులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ..గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత ప్రధాన మంత్రులు బుల్లెట్ ప్రూఫ్ అద్దాల మధ్య స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకునే దుస్థితి ఉండేదని విమర్శించారు. నేడు నరేంద్ర మోదీ భారత్ ను ప్రపంచ దేశాల్లోనే మొదటి స్థానంలో నిలుపుతూ దేశ ఘనతను చాటి చెబుతున్నారని అన్నారు. మోదీ నాయకత్వంలో భారతదేశం అనేక సంస్కరణలు, ఆర్థిక వృద్ధితో అంతర్జాతీయ గుర్తింపును సాధించిందని, ఆయన సామాన్య జీవనం, అసాధారణ నాయకత్వ ప్రయాణం యువతకు స్ఫూర్తినిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి, రామడుగు వెంకటాచారి, నాగరబోయిన చంద్రకళ, భువనగిరి ఉపేందర్, లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, బానోత్ సంపత్, జాటోత్ సురేష్, జుజ్జూరు వీరభద్ర చారి, సింగంశెట్టి మధుకర్, మూడవ అశోక్,కాటన్ యాకుబ్ రెడ్డి,వేల్పుల ఐలయ్య, పోలేపల్లి సంపత్ రెడ్డి, మంగిశెట్టి నాగయ్య, కంచ సురేందర్, రవీందర్ రెడ్డి, వాంగుడోత్ నరేష్, కరుణాకర్,మల్యాల రాములు, చెలగోల వెంకటేష్,మంగ వెంకన్న, రమేష్,పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితమే

# తెలంగాణకు నిజమైన విమోచనం

- భాజపా మండల అధ్యక్షుడు యాదగిరి మురళి
- కొత్తగూడ లో భాజపా ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ
- అనంతరం ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**కొత్త గూడ, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణకు నిజమైన విమోచనం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితమేనని భాజపా మండల అధ్యక్షుడు యాదగిరి మురళి తెలిపారు. బుధవారం రోజున (సెప్టెంబర్ 17) ఆయన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆనాటి నిజాం సర్కారు తెలంగాణ ప్రజలపై ఎన్నో అణచివేతలు, అరాచకాలు జరిపిందని, సామాన్య ప్రజలను కాల్చి చంపడం, మహిళల పట్ల అవమానకరంగా ప్రవర్తించడం, వంటి ఘోర సంఘటనలు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. కాగా. ఇలాంటి పరిస్థితుల నుంచి తెలంగాణను విముక్తి చేయడానికి అప్పటి కేంద్ర హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ రజాకార్లను అణచివేసి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని, దాని ఫలితంగానే తెలంగాణకు నిజమైన విమోచనం లభించిందని గుర్తుచేశారు.

**ఘనంగా ప్రధాని మోడీ 75వ జన్మదిన వేడుకలు...**



మండల కేంద్రంలో భాజపా మండల అధ్యక్షుడు యాదగిరి మురళి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలోని 140 కోట్ల ప్రజలే తన కుటుంబం అని భావించి సబ్ కా సాత్, సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో ప్రపంచంలో భారతదేశంని అన్ని రంగాల్లో అగ్రస్థాయికి తీసుకువెళ్ళడమే ధ్యేయంగా మోడీ కృషి చేస్తున్నారని, దేశం కోసం చేసే సేవలు అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాలు మనందరికీ స్ఫూర్తి కలిగిస్తాయని ఆయన నాయకత్వం వలన భారత ప్రపంచంలో గౌరవనీయ స్థానం సంపాదించిందని,పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు, బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, జిల్లా కౌన్సిల్ మెంబర్ వాసం సారయ్య, గుగులోతు స్వామి నాయక్, గంగాపురం బిక్షపతి, కొట్టే శ్రీనివాస్, ఇద్దం నర్సయ్య, రూప్ల నాయక్, పిన్నింటి రవీందర్, అనిల్, విజయ్, పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

## - శాలువాతో సత్కరించిన జీవన్ గ్రీన్ హెూప్ సొసైటి చైర్మన్ దూసారి ధనలక్ష్మి శ్రీకాంత్



**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 17 ) :** జనగామ 14వ వార్డ్ అంబేద్కర్ నగర్‌లోని ఎంపిపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్ బాబు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సందర్భంగా ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్‌పర్సన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ప్రత్యేకంగా హాజరై సన్మానం చేశారు. 14వ వార్డు తరపున నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. పాఠశాల ఉపాధ్యాయులు టి. జ్యోతి, జె. వాణి, ఎ. అరుణ జ్యోతి, వి. సంతోష్ కుమార్ గార్లను కూడా అభినందించారు. విద్యార్థులందరికీ స్వీట్స్, చాక్లెట్లు పంచి సంతోషాన్ని పంచుకున్నారు. జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ తరపున ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేస్తూ, విద్యార్థుల అభ్యాసానికి ఉపాధ్యాయులు అందించే సేవ అపారమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గన్ను కార్తిక్, వేణు గౌడ్, భాగ్యలక్ష్మి, బింగి విజయ, సుజాత, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



**కేసముద్రం ,సెప్టెంబరు 17:** భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ విమోచన దినం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో జాతీయ జెండాను ఆవిష్కరించి,తెలంగాణ ప్రజల వీరత్వానికి సర్దార్ పటేల్ చొరవతో జరిగిన పోలీస్ యాక్షన్,భారత సైన్యం చర్యల కారణంగా నిజాం లొంగిపోవడంతో హైదరాబాద్ ప్రజలకు నిజాం పాలన నుండి విమోచన కల్పించిన సర్దార్ పటేల్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భానుగ మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరాచారి మాట్లాడుతూ..భారతదేశానికంతా 15 ఆగస్టు 1947న స్వాతంత్ర్య వచ్చినా హైదరాబాద్ సంస్థాన ప్రజలకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న స్వాతంత్రం వచ్చిందని, దీనికి కారణం నిజాం నవాబ్ అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాకా కూడా జాతీయ జెండాను నిజాం ఎగురనిచ్చేవాడు కాదని, ఎదురు తిరిగి ఎగరేస్తే నిజాం రజాకార్లకు బలికావల్సిందేనని, నిజాం రజాకార్లు తెలంగాణ ప్రజలను అనేక అకృత్యాలకు గురిచేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల వీరత్వానికి సర్దార్ పటేల్ వీరత్వం తోడుకావడంతో 17 సెప్టెంబర్ 1948 న తెలంగాణ విముక్త మైందని, ప్రతి పల్లె పోరాట చరిత్రకు సాక్షిగా నిలబడి 17 సెప్టెంబర్ 1948 న తెలంగాణ రావడం జరిగిందని బోగోజు నాగేశ్వర చారి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు పొదిలి నరసింహారెడ్డి, రామడుగు వెంకటాచారి, నగరబోయిన చంద్రకళ, భువనగిరి ఉపేందర్,లింకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, బానోత్ సంపత్, జాటోత్ సురేష్, జుజ్జూరు వీరభద్ర చారి, సింగంశెట్టి మధుకర్, మూడవ అశోక్, కాటన్ యాకుబ్ రెడ్డి, వెలుపల ఐలయ్య,పోలేపల్లి సంపత్ రెడ్డి, మంగిశెట్టి నాగయ్య కంచ సురేందర్, రవీందర్ రెడ్డి, వాంగుడోత్ నరేష్, కరుణాకర్,మల్యాల రాములు, చలగోల వెంకటేష్,మంగ వెంకన్న,బానోతు రమేష్, పాల్గొన్నారు.

# నిరంకుశ పాలన నుండి విముక్తి కల్పించిన గడ్డ తెలంగాణ

**- చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ లను నిలదీయండీ**
**- సిపిఎం జాతీయ కార్యదర్శి ఏం.ఎ. బేబీ పిలుపు**




**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 17):-** వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో అమరులైన వీరులను తలచుకుంటూ సెప్టెంబర్ 1నుండి 17వరకు జిల్లాలో ఉత్సవాల ముగింపు సభ నిర్వహించడం జరిగిందని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరింస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ లను నీలదీయాండని సిపిఎం జాతీయ కార్యదర్శి ఏం.ఎ. బేబీ పిలుపునిచ్చారు. బుధవారం రోజున సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన సిపిఎం జాతీయ కార్యదర్శి ఏం.ఎ. బేబీ గారిని పట్టణంలోని కళ్లెం కమాన్ వద్ద పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రైల్వే స్టేషన్ నుండి బతుకమ్మ, కోలాటం ఆటలతో మరియు డప్పు కళాకారుల కోలాహలం మధ్య పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రెస్టన్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పార్టీ జాతీయ కార్యదర్శి ఏం.ఎ. బేబీ ఓపెన్ జీప్ లో ప్రజలకు అభివాదం చేస్తూ సాగారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా ఏం.ఎ. బేబీ పాల్గొని మాట్లాడుతూ 1871 ఫ్రాన్స్ లో పారీస్ కమ్యూన్ ఉద్యమంలో కార్మికులు తమ హక్కుల కోసం 70 రోజులపాటు పోరాటం చేస్తే తెలంగాణలో 1946 - 51 వరకు అంటే 5సంవత్సరాలు నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 3వేల గ్రామాలు పాల్గొన్నాయని ఈ సందర్బంగా 10లక్షల ఎకరాల భూమిని పంచడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో 4వేల కార్యకర్తలు చనిపోయారు. ఈపోరాట ఫలితంగా భూసంస్కరణల చట్టం తెలంగాణలో అమలుకు వచ్చిందన్నారు. 1957లో కేరళలో భూసంస్కరణ చట్టం కోసం ఉద్యమం ముందుకు వచ్చింది. చరిత్రలో పారీస్ కమ్యూన్ కంటే తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం చాలా గొప్పదని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పురుషులతో సమానంగా మహిళలు పాల్గొన్నారు, ఒక వెయ్యి మంది మహిళలు సైన్యంగా ఏర్పడి శిక్షణ తీసుకోవడం జరిగింది. ఈ సందర్బంగా చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తి మనకు అర్ధం అవుతుంది. ఈ పోరాట స్ఫూర్తితో దేశంలో దున్నేవానికి భూమి అనే నినాదం ముందుకు వచ్చిందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ తెలంగాణలో విమోచన పేరుతో చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా చూపించే ప్రయత్నం చేస్తుంది. గాడ్సే 6నెలలకు ముందే సావస్కర్ వద్ద ఆశీర్వాదం పొంది గాంధీజీని హత్య చేయడం జరిగింది, దీన్ని కూడా వక్రీకరించిందని చరిత్ర ఎరిగిన సాక్ష్యం అని తెలిపారు. దేశంలో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. 1947లో బ్రిటిష్ నుంచి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951లో నెహ్రు ప్రభుత్వం తెలంగాణలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చూస్తున్న సందర్బంలో పటేల్ ఆధ్వర్యంలో రజాకార్ సైన్యాలు తెలంగాణలో ప్రవేశించి ప్రజలను అణిచివేయాలని చూసిందన్నారు. మోడీ పార్లమెంట్ లో మైనింగ్ చట్టాలు అంబానికి, ఆదానికి అనుకూలంగా చేస్తూ గనులను కట్టబేడుతున్నారు. మోడీ, అమితాషా, మోహన్ భగవత్ కు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025 చివరిలో మరియు 2026 మొదట్లో బీహార్, తమిళనాడు, బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో ఎన్నికలు రాబోతున్నాయని దేశంలో సిపిఎం, సీపీఐ, సిపిఐఎం ఎల్ మాత్రమే 4లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడు తుందన్నారు. ఈ పోరాటాలకు మద్దతుగా మహాకూటమి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మొహమ్మద్ అబ్బాస్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో తెలంగాణ ప్రాంతం కీలక భూమిక పోషించిందని ఈ నేపథ్యంలో సాయుధ పోరాటాల వారోత్సవాల్లో భాగంగా పోరాట యోధులను స్మరించుకున్నారు. ఈ ప్రాంత ప్రజలు బానిసత్వం, వెట్టి చాకిరి విముక్తి కోసం, బాంచన్ దొర నీ కాల్మొక్తా అన్న బడుగు జనంచే బంధూకులు పట్టించి నిజాం నావాబు నిరాంకుశ పాలన నుండి విముక్తి కల్పించిన గడ్డ తెలంగాణ అని అన్నారు. నాలుగు లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి జాగిర్దారుల, భూస్వాముల, జమీందారుల దోపిడిని అరికట్టిన చరిత్ర కమ్యూనిస్టులది అని అన్నారు. అమరుల పోరాట స్ఫూర్తిని యువత పునికిపుచ్చుకొని రూపాంతరం చెందిన దోపిడీకి వ్యతిరేకంగా ఆందోళన, పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే అమరుల వారసులుగా ప్రకటించుకునే హక్కు కూడా ఎర్రజెండా కార్యకర్తలకే ఉందని అన్నారు. నేడు చరిత్రను వక్రీకరిస్తూ, రజాకార్లకు తొత్తులుగా వ్యవహరించిన నేతలు విలీనం, విముక్తి, విమోచనమని గందరగోల పరిస్థితిలకు ప్రజలను నెట్టివేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో సుమారు 4వేల మందిని పొట్టన పెట్టుకున్న చరిత్ర నైజాం సర్కారుది అని అన్నారు. ఆలేరు ప్రాంతంలో ఆనాటి నైజాం నవాబుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ కామ్రేడ్ ఏ.సి.రెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో జరగుతున్న సందర్భంలో పట్టణంలో ఆనాటి రైల్వే గేటు ప్రాంతంలో రజాకర్ సైన్యం దాడిలో రొండ్ల పుల్లయ్య, పుసలోజు వీరయ్య, ఎలగందుల లక్ష్మి నర్సయ్య, బిర్రు నారాయణ, నూతి నర్సయ్య, చిన్నం సాయిలు అమరులు అయినారు, ఈ సందర్భంగా జరిగిన కాల్పులలో ఎ.సి.రెడ్డి గారి తొడ నుండి బుల్లెట్ దూసుకెళ్లిన, ఆయన పోరాటం ఆపలేదు, ఆయన నిరంతరము ప్రజా సమస్యలపై పనిచేసి, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పని చేశారని, తదనంతరం జనగాం ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. ఈనాడు పాలక పక్షాలు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంను హిందూ, ముస్లింల పోరాటంగా వక్రీకరిస్తున్నారు అని, దాన్ని కమ్యునిస్టు కార్యకర్తలు తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి విట్టల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, బూడిది గోపి, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, రాపర్తి సోమన్న, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్, పోత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, బిట్ల గణేష్, భూక్యా చందు, మునిగేల రమేష్, కొడెపాక రమేష్, బెల్లంకొండ వెంకటేష్, మహమ్మద్ అజారోద్దీన్, చిట్యాల సోమన్న, మహమ్మద్ షబానా, మండల కార్యదర్శులు గంగాపురం మహేందర్, బొడ్డు కరుణాకర్, మాచర్ల సారయ్య, సాధం రమేష్, ఇంటి వెంకట్ రెడ్డి, గుండెబోయిన రాజు, పాండ్యాల ఆంజనేయులు, ప్రజ్ఞాపురం నర్సింహులు, తూటి దేవదానం, ధర్మబిక్షం, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకటమల్లయ్య, బోట్ల శ్రావణ్, మంగ బీరయ్య, కళ్యాణం లింగం, పల్లెర్ల లలిత, పందిల్ల కళ్యాణి, పాముకుంట్ల చందు, పాము శ్రీకాంత్, బూడిది ప్రశాంత్, పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ దస్తగీర్, గురిజాల లక్ష్మీర్సింహా రెడ్డి, పంపర మల్లేశం, రామావత్ మీట్యా, ఆఫీస్ కార్యదర్శి సౌందర్య, ప్రజాసంఘాల నాయకులు పొదల లవ కుమార్, దాసగాని, సుమ, అజ్మీర సురేష్, దూసరి నాగరాజు, మోకు విప్లవ్, మైలారం వెంకటేశ్వర్లు, ఎదునూరి మాదార్, బాసూపాక విష్ణు, గుండెల్లి రాజు దండబోయిన సికెందర్, కనకరాజు పాల్గొన్నారు.



# వాటర్ హీటర్ తగిలి గృహిణి మృతి



**తరిగొప్పుల సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య** విద్యుత్ ఘాతంతో గృహిణి మృతి చెందిన సంఘటన తరిగొప్పుల మండలంలోని బొంత గట్టు నాగారంలో బుధవారం రోజున చోటుచేసుకుంది మృతురాలి భర్త బుధవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీదేవి తెలిపారు.

# ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ చేసిన హెచ్ఎం

**- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి :హెచ్ఎం జయ**







**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య...** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు ప్రజాపాలన ప్రాముఖ్యతను వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు సమాన హక్కులు, బాధ్యతలు కలిగి ఉంటారని, విద్యార్థులు భవిష్యత్ పౌరులుగా నిజాయితీ, కర్తవ్యనిష్ఠతో సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన దినోత్సవం చరిత్రలో ఓ గౌరవప్రదమైన రోజు అని పేర్కొన్నారు. నిజాం పాలనలో ప్రజలు అనేక కష్టాలు, అన్యాయాలు అనుభవించిన విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ విమోచనకు పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు."తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, విద్య, ఉపాధి రంగాలలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. మీరు మంచి చదువులు చదివి, సాంకేతిక పరిజ్ఞానం సాధించి, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సమాజంలో నిజాయితీ, సేవ, ఐకమత్యం వంటి విలువలను పెంపొందించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్, కె. సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు ,ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి ,ఎల్ మొగిలి, కె.మాధవి వర్దెల్లి సతీష్ కుమార్, బి రమాదేవి హంస రామకృష్ణ,జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ ఇందిర, విద్యార్థులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# నూతన రిజిస్ట్రేషన్ భవన నిర్మాణ పనులు పూర్తి ఎప్పుడు?

## - అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన ఈ భవనం
## - ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉండిపోయిన నూతన దర్వాజా

**కొడకండ్ల,సెప్టెంబర్17 మేజర్ న్యూస్ (సూర్య):** గత ప్రభుత్వం లో ఎనిమిది సంవత్సరాల క్రితం కొడకండ్ల మండల కేంద్రంలో అధునాతన సౌకర్యాల కోసం కొత్త రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని పూర్తి చేయాలనే సంకల్పంతో పనులు ప్రారంభించి స్లాబ్ లెవల్ తో వదిలేశారు, అప్పటినుండి ఈ భవనాన్ని డిపాజిట్ పంచాయతీలకు నిలయంగా మారింది. పలు గ్రామాలలో కుటుంబ పంచాయతీలు,భూముల పంచాయతీలు వివిధ గ్రామాల నుండి పెద్దమనుషులు ఈ యొక్క భవనాన్ని అడ్డాగా మార్చుకొని పంచాయతీలు నిర్వహిస్తున్నారు. అది తీర్మానం చేసి పెద్ద మనుషులు చేత తీర్చుకోవడానికి మరియు పట్టపగలే మద్యం సేవిస్తున్నారు కాగా సాయంత్రం వేళలో మద్యం ప్రియులు మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ మధ్యకాలంలో స్థానిక ఎమ్మెల్యే కొంత బడ్జెట్ కేటాయించారు.ఆ బడ్జెట్ తో కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నాడు. అక్కడ వేసిన మెటీరియల్ లో దాదాపుగా ఆరు నెలల నుండి ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ దర్వాజా దాని సామర్థ్యం కూల్పోయింది. ఇప్పటికే ఈ కార్యాలయాన్ని తొర్రూర్ కు లేదా పాలకుర్తికి తరలించాలి అనే కుట్రలు జరుగుతున్న సందర్భంలో స్థానికులు కార్యాలయాన్ని తరలిపోకుండా ఆపారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని భవన నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రారంభిస్తే పాలకుర్తి కొడకండ్ల మండలాల ప్రజల ఆధునిక సౌకర్యాలు కలుగుతాయని ప్రజల ఆశిస్తున్నారు.



# డబుల్ బెడ్ రూమ్‌లను పరిశీలించిన ప్రణవ్

## - త్వరలో డబుల్ బెడ్ రూమ్ లను ఇల్లు అడుగు స్థలం లేని నిరుపేదలకు మాత్రమే ఇస్తాం
## - డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కొన్ని కొన్ని మరమత్తులు ఉన్నయ్
## - వాటిని పూర్తి చేయడం కోసం మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లాం
## - యూరియా కొరతలో రాష్ట్ర ప్రభుత్వం తప్పేం లేదు
## - తప్పంతా కేంద్ర ప్రభుత్వందే
## - కేంద్ర ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలి ప్రణవ్ బాబు



**కమలాపూర్ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య :-** కమలాపూర్ మండలంలోని గత ప్రభుత్వంలో నిర్వహించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో చిన్న చిన్న మరమ్మత్తులు ఉన్నాయని వాటిని గతంలో మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి మరమ్మత్తుల పూర్తి కోసం అధికారులకు మంత్రి ఆదేశాలు ఇచ్చారని ప్రస్తుతానికి డ్రైనేజ్ వర్క్ జరుగుతుందన్నారు. త్వరలోనే ఇండ్ల పంపిణీ చేస్తామని చెప్పారు. ఇంటి అడుగు స్థలం లేని నిరుపేదలకు మాత్రమే అవకాశం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కమలాపూర్ లో 320 ఇండ్లు ఉండగా ఒక బ్లాక్ నాణ్యత లేకుండా నిర్మాణం చేపట్టడంతో అందులో 280 ఇండ్లు మాత్రమే ప్రస్తుతానికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మర్రిపల్లిగూడెం లో 50,గూడూరు లో 50 ఇండ్లు కూడా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం పై బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు యూరియా పై రాజకీయం చేస్తున్నాయని మండి పడ్డారు. రాష్ట్రాలకు యూరియా ఇచ్చేదే కేంద్ర ప్రభుత్వం అని అలాంటిది ఆ పార్టీలోనే ఉన్న కొంతమంది నాయకులు ప్రజా ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. అందుకు ఉదాహరణ బిజెపి పార్టీకి చెందిన ఎంపీ రఘునందన్ రావు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలే నని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం పై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపుకు వెళుతుందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీకి వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కి యూరియా కొరత లేకుండా చూడాలని దాదాపు మొదటి దఫా లో 50 వేల టన్నుల నుండి లక్ష టన్నుల వరకు ఇవ్వాలని కోరడం జరిగిందని దాని పై ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వలేదన్నారు. యూరియా పంపిణీ పై కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేయడం రైతులతో చెలగాటం ఆడటం సరైంది కాదన్నారు. యూరియా పంపిణీలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలకు అధికంగా పంపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు మొండి చేయి చూపడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్,మాజీ ఎంపీటీసీ బాలసాని రమేష్, మౌటం కుమారస్వామి, అంబాల మాజీ సర్పంచ్ కెత్తె రవి, శంభునిపల్లి మాజీ సర్పంచ్ బొల్లం రాజీ రెడ్డి,సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, తడక శ్రీకాంత్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**కొడకండ్ల,సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):** బుధవారం సెప్టెంబరు 17 ప్రజా పాలన దినోత్సవాన్ని మండల తహశీల్దార్ కోలా చంద్రమోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజా పాలన అంటే కేవలం ప్రభుత్వ పాలన కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో నడిచే సమగ్ర పరిపాలన అని అన్నారు. ప్రజలు చట్టాలను గౌరవించి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుంటేనే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. "ప్రజల సక్రమమైన భాగస్వామ్యం ఉంటేనే పాలన పారదర్శకంగా, సమర్థవంతంగా ఉంటుంది. ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రజాస్వామ్యం బలపడటానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి"అని తహశీల్దార్ చంద్రమోహన్ పేర్కొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

## - జాతీయ జెండాను ఆవిష్కరించిన కోదూరి మహాత్మాచారి



**బచ్చన్నపేట సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్( సూర్య)** ఎందరో మహనీయుల త్యాగఫలం రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ సెప్టెంబర్ 17శుభదినం రోజున జరుపుకుంటున్న ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ బచ్చన్నపేట చౌరస్తా వద్ద జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోదూరి మహాత్మ చారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా తెలంగాణ -కోటి రతనాల వీణ 1948 సెప్టెంబర్ 17న రాచరిక పాలన ముగిసి, తెలంగాణలో ప్రజాస్వామిక యుగానికి నాంది పలికిన ఆ మహత్తర దినోత్సవాన్ని స్మరించుకుంటూప్రజలే పాలకులు అన్న నమ్మకాన్ని నాటిన ఈ చారిత్రక రోజున తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు ప్రజాస్వామ్యంలో ప్రజలు కేంద్రబిందువు అని తెలియజేశారు. తెలంగాణ సాధించుకున్న తర్వాతస టిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుందని, బంగారు తెలంగాణ అని చెబుతూ వాళ్ల ఇండ్లు మాత్రమే బంగారంతో నిండిపోయాయని పేద ప్రజలను కష్టాల పాలు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అందజేసి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ,సన్న బియ్యం , కొత్త రేషన్ కార్డులు, ఉచిత కరెంట్ బిల్లు, సబ్సిడీ గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇంకా అనేక పథకాలు అమలు చేసి నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి డిపాజిట్లు రాకుండా వారిని తరిమే రోజులు రానున్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జంగిటి విద్యనాథ్, బాలకిషన్, గుట్ట డైరెక్టర్సూత్రపు రామకృష్ణ,కూరాకుల రవి ,కృష్ణవేణి, బాలమణి, దాచేపల్లి రాజయ్య, నీల మల్లేష్, హరినాథ్, సుధాకర్, కర్ణాకర్, మల్లయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**కొత్తగూడ సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్ (సూర్య)** కొత్తగూడ మండల కేంద్రంలోని విశ్వకర్మ కమ్యూనిటీ హాల్ వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కంచర్ల సత్యనారాయణ వేదమంత్రొచ్చరణాల మధ్య జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సృష్టికి మూలం విశ్వకర్మ అని ఈ పంచకర్మలు అందరికీ మూలం శ్రీ మద్విరాట్ విశ్వకర్మ అని కొనియాడారు అంతేకాకుండా ఈ దేశంలో అసలైన ఇంజనీర్లు విశ్వకర్మలు అని గుర్తు చేశారు. ఈ జయంతిని పురస్కరించుకొని మాజీ మండల అధ్యక్షులు కంచర్ల వెంకటాచారి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాపాక బ్రహ్మాచారి, ఉపేంద్ర చారి,నామోజు కనకాచారి, కృష్ణచారి, కటకం రవీంద్రా చారి, రాగి విఘ్నేశ్వరాచారి, భిక్షపతి, సత్యం, అబ్బనాపూరి ఉపేంద్రాచారి, పరిపూర్ణ చారి, ప్రవీణ్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## - 2 కోట్ల 30 లక్షల రూపాయల తో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య..** దేశం అభివృద్ధి చెందాలంటే మొదట గ్రామాల అభివృద్ధి జరగాలని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి హాజరై శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన అన్నారు..మండలంలోని లింగపురం కోనాపురం ఉప్పర పెల్లి అక్కల్ చెడ అమీనాబాద్ బొజేరువు లింగగిరి గ్రామాల్లో సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు..కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభి వృద్ధి ద్యేయంగా పని చేస్తుందని వారు అన్నారు.. మండలం లోని అన్ని గ్రామాలకు త్వరలోనే నిధులివ్వడం జరుగుతుందని మహిళ సంఘాల భవనాలకు త్వరలోనే నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే దొంతి అన్నారు..ఎస్సి సబ్ ప్లాన్ క్రింద సుమారు 2 కోట్ల 30 లక్షల రూపాయల నిధులనీ కేటాయించామన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి బ్లాక్ కమిటీ నాయకులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు, మహిళ కాంగ్రెస్ జిల్లా మండల నాయకురాల్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు...





# రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర తెలంగాణ ప్రజలది

- తెలంగాణకు అసలైన స్వాతంత్ర్యం వచ్చింది సెప్టెంబర్ 17 నే
- అమరుల త్యాగాలను మరవకూడదు
- సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్



**కమలాపూర్ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య :-** 1948 సెప్టెంబరు 17 నిజాం నిరంకుశత్వం తల వంచిన రోజు అని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ అన్నారు. బుధవారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. రజాకార్ల ఆగడాలను అంతమొందించి నాటి రెండు కోట్ల మంది తెలంగాణ ప్రజల హృదయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడిందని అన్నారు. నిజాం రాచరిక పాలన ముగిసి హైదరాబాద్ రాజ్యం భారత ప్రభుత్వంలో కలిసిన రోజు వెనుక అనేక ఘటనలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ కు అసలైన స్వాతంత్రం వచ్చింది ఈ రోజే నని పేర్కొన్నారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగిన పోరాటంలో అనేక మంది ప్రజలు తృణప్రాయంగా ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. ఆ అమరుల త్యాగాలను మరవకూడదు అని అన్నారు. ఆ అమరుల కారణంగానే భారతదేశంలో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా ఇచ్చిన ఫలాలను పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్, వైద్యులు డాక్టర్ విజిత,రవి,వరుణ్ మాధవ్,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ దుర్గ, హెచ్ ఈ ఓ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా పాలన వేడుకలు



**నర్సింహులపేట,సెప్టెంబర్17 సూర్య మేజర్ న్యూస్.** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రమేష్ బాబు,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సురేష్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధిక,రైతు వేదికలో వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ రామ్మోహన్ రావు,పిఎసిఎస్ కార్యాలయంలో వైస్ చైర్మన్ సంజీవరెడ్డి,గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు,వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల ప్రగతిని సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి అధికారులు ప్రసంగించారు.రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్ బాబు విద్యార్థినిలకు నోట్ బుక్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సురేష్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ యాకూబ్ పాషా,తదితరులు కార్యాలయ సిబ్బంది. ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**బచ్చన్నపేట సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)** బచ్చన్నపేట మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలగే మండల కేంద్రంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా కానీ దేశం నడిబొడ్డున వున్న తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదు. బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న మీర్ ఉస్మాన్ అలీఖాన్ అటు పాకిస్తాన్లో, ఇటు ఇండియాలో కలవక స్వతంత్రంగా ఉంటానని ప్రకటించుకున్నాడు. నిజాం ప్రోద్బలంతో కాశీంరజ్వీ తెలంగాణ లో విర్రవీగి పోయాడు. అతడి అరాచకాలకు అంతు లేకుండా పోయింది.అప్పుడు నాటి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాదు సంస్థానాన్ని ముట్టడించింది. అప్పుడు సెప్టెంబరు 17 న తెలంగాణా విమోచనం పొంది భారతదేశంలో కలిసిపోయింది. విమోచనమైనా, విలీనమైనా హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో కలిసిపోయి, నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలన అంతమై తెలంగాణ ప్రజల గుండెల్లో ఆనంద కెరటాలను ఎగరేసింది. అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్



**నర్సింహులపేట,సెప్టెంబర్17 సూర్య మేజర్ న్యూస్.** మండలం పిచ్చిరాంతండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు భూక్యా రాము నాయక్ సతీమణి భూక్యా సంగీత మృతి చెందగా వారి కుటుంబాన్ని నర్సింహులపేట గ్రామ మాజీ సర్పంచ్ కాలసాని దామోదర్ రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న,మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బొల్లం రమేష్ బాబు,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొత్త రవీందర్ రెడ్డి,సంకపల్లి నరసింహారెడ్డి,మాజీ వార్డు సభ్యులు శంకర్,మదార్,అంకం రామకృష్ణ,మంద వెంకన్న,రేఖ శ్రీనివాస్,భారీ లింగన్న యాదవ్,సంజీవ లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినం పతాకావిష్కరణ చేసిన బిజెపి మండల అధ్యక్షులు



**ఆత్మకూరు సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):** బిజెపి ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశంలో స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానంగా ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతాన్ని నిజాం రజాకార్లు వదిలి వెళ్ళలేదు రజాకారుల దోపిడీ అరాచకాల నుండి తెలంగాణ ప్రజలను సర్దార్ వల్లభభాయ్ పటేల్ నిర్వహించినటువంటి ఆపరేషన్ ఫోలో ద్వారా నిజాం రజాకార్లు తలొగ్గి హైదరాబాద్ సంస్థానంగా ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతాన్ని 1948 సెప్టెంబర్17 నాడు విముక్తి చేయడం జరిగింది అప్పటి పోరాటంలో అమరులైనటువంటి వేలాదిమంది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరులను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహిస్తుంది కావున తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గతంలో అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం సమైక్యత దినోత్సవం పేరిట ఇప్పుడు ఉన్న అధికార ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహిస్తున్నది అలా కాకుండా తెలంగాణ విమోచన దినోత్సవం గా అధికారికంగా నిర్వహించి చరిత్రను భావి తరాలకు తెలిసే విదంగా చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మండలంలోని గూడెప్పాడ్,కొత్తగట్టు తదితర గ్రామాలలో నిర్వహించారు. అనంతరం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడ్ సెంటర్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ,మండల ప్రధాన కార్యదర్శి భయ్యా పైడి ,మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి సీనియర్ నాయకులు వెలిదే సదానందం బొల్లెపల్లి రాజు ,బయ్య రాజు ,పీసాల సాంబయ్య ,జక్కుల మహేందర్ ,రాచర్ల నరేష్ ,భూత్ అధ్యక్షులు మాచర్ల స్వామి ,బయ్య శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి ,పిట్టల స్వామి ,పోగుల యాదగిరి ,కోరుకొప్పుల ప్రశాంత్ ,బత్తిని వీరస్వామి ,బూర దశరథం, కాడబోయిన సునీల్, కొన్నే రాజేందర్, బూర రామనాథం ,కొన్నె రాజు ,గోనె రాజు ,నకాతి యుగంధర్ ,బలబద్ర దినేష్ ,ఊకంటి శ్రీనివాస్ రెడ్డి ,కందికొండ ప్రవీణ్, కందకట్ల దిలీప్, కుక్కల సదయ్య ,గుండెబోయిన రఘుపతి ,టెంకురాల రామారావు, బలబద్ర సాయిరాం ,వరికెల రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు



## లైన్మెన్ యశ్వంత్ సేవలకు ఉత్తమ అవార్డు



**ఇనుగుర్తి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):** ఇనుగుర్తి లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న మలిశెట్టి యశ్వంత్ సేవలను గుర్తించి ఉత్తమ లైన్మెన్ గా ఎంపిక చేసి బుధవారం మహబూబాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ అధికారి విజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ లైన్మెన్ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ హీరాలాల్, సునీతా , సీనియర్ అసిస్టెంట్ లింగన్న, విజయ్, పాల్గొన్నారు.

## మహిళలకు అండగా సఖి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య):** భీమదేవరపల్లి మండలంలోని కొప్పూర్ గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో సఖి అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. గృహ హింస, లైంగిక వేధింపులు, అత్యాచారాల వంటి సమస్యలకు సఖి సెంటర్ ద్వారా రక్షణ లభిస్తుందని తెలిపారు. సహాయం కోసం 181, 1098 హెల్ప్‌లైన్లు లేదా 08702452112, 7382983088 నెంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేస్ వర్కర్ భారతి, జెఆర్‌పి స్వరూప, వివోఏ స్వరూప, సుగుణ, ఐలమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం





**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య):** 1948 సెప్టెంబర్ 17 తెలంగాణలో రాచరిక పాలన ముగిసి భారత సమైక్యలో భాగమై ప్రజాస్వామ్య యుగంలోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా బుధవారం మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో వీరేశం, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాజేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముల్కనూర్, వంగర పోలీస్ స్టేషన్ లలో ఎస్ఐలు రాజు, దివ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశ ప్రజలకు విముక్తి కలిగింది కానీ, తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలగలేదన్నారు. తెలంగాణ స్వతంత్ర భారతదేశంలో విలీనమైన ఈ రోజును తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించుకోవడం సంతోషకరమని అన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చివేత



**కేసముద్రం,సెప్టెంబర్ 17:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఆర్ అండ్ బి డి ఈ సహకారంతో కేసముద్రం విలేజ్ లోని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను బుధవారం పూడ్చివేసినట్లు ఎస్ఐ మురళీధర్ రాజు తెలిపారు.

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు





**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 17 ) :-** జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీసులో అధికారికంగా నిర్వహించిన శ్రీ పోతులూరి విశ్వకర్మ జయంతి మహోత్సవం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి విశ్వకర్మ కుల సంఘ నాయకులను ఆహ్వానించగా వారి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య హాజరై విశ్వకర్మ భగవాన్ కి పూజలు చేసినారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతు విశ్వకర్మలకు మా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందేలా చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు, జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, , జనగామ సిఐ దామోదర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ జిల్లా విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబాచారి ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధి రాములు ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ కుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు మద్దోజు గంగాభవాని ఇంకా సంఘం ముఖ్య నాయకులు విశ్వకర్మ భగవానుని పూజలో పాల్గొన్నారు

## మండలంలో నాబార్డ్ అధికారుల పర్యటన



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో నాబార్డ్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ జాంబ్రే పర్యటించారు. బుధవారం మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో ఏకే విశ్వనాథరెడ్డి గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాటర్ షెడ్ కార్యక్రమంలో భాగంగా సోలార్ కంచె, సోలార్ ద్వారా పశుగ్రాసం, బయోగ్యాస్, మొబైల్ స్టార్టర్, మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ, జీవన భద్రతను పెంచుకోవడం, భూసార యాజమాన్య పద్ధతుల గూర్చి రైతులకు వివరించారు. అనంతరం మత్స్య సహకార సంఘానికి చేప పిల్లల కొనుగోలు కోసం చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ వరంగల్ క్లస్టర్ డిస్ట్రిక్ డెవలప్మెంట్ మేనేజర్ చంద్రశేఖర్, ఏజీఎం చైతన్య రవి తంగ, ప్రతినిధి దేవేందర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు



**ఇనుగుర్తి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):** ఇనుగుర్తి మండలానికి మొదటి ఎంపీడీవోగా విధులు నిర్వహించి ఇటీవలే డిఎల్పిఓగా పదోన్నతి పొంది కాగజ్ నగర్ డివిజన్ కు బదిలీపై వెళ్తున్న గురిజాల హరిప్రసాద్ ను మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి, కేసముద్రం ఎంపీడీవో జె.క్రాంతి,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పంచాయితీ సిబ్బంది ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. డిఎల్పిఓగా పదోన్నతిపై వెళుతున్న గురిజాల హరిప్రసాద్ మాట్లాడుతూ, మండలంలో ప్రజాభివృద్ధి, సంక్షేమం అంశాల్లో మండలం ముందుండాలని ఆకాంక్షించారు. ఉద్యోగి జీవితంలో బదిలీలు సహజమని, మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండలంలో ప్రతిశాఖ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు.ప్రభుత్వ లక్ష్యాలను పూర్తిచేయడంలో, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేయడంలో తనకు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారి, తాహసిల్దార్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యదర్శులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, ఇనుగుర్తి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న, వల్లంల మురళి మరియు బిజెపినాయకులు బోగాఅనిల్,రమేష్ పాల్గొన్నారు.

## దుర్గమ్మ అమ్మవారికి కంటి నేత్రాలు అలంకరణ...





**లింగాలగణపురం సెప్టెంబర్ 17 ( మేజర్ న్యూస్ సూర్య ) :** లింగాలగణపురం మండల కేంద్రంలో దుర్గదేవి అమ్మవారికి కమిటీ సభ్యులు అందరూ కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకలు నిర్వహించి అనంతరం అమ్మవారికి కంటి నేత్రాలు అమర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడబోయిన ఉప్పలయ్య, బొయిని యాకన్న, జుట్టు యాకేష్, బోయిని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు..



**కేసముద్రం, సెప్టెంబర్ 17:** కేసముద్రం మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కేసముద్రం పోలీస్ స్టేషన్ నందు బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నందు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల తహసీల్దార్ కార్యాలయము నందు తహసీల్దార్ వివేక్, మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో క్రాంతి, కేసముద్రం పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ మురళీధర్ రాజ్,రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## తాతకు తలకోరివి పెట్టిన మనవరాలు

### - కుటుంబపెద్దను కోల్పోయిన చిన్నారులను ఆదుకోవాలి



**నెల్లికుదురుసెప్టెంబర్ 17 మేజర్ న్యూస్(సూర్య)** మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో నిరుపేద కుటుంబానికిచెందిన రావణబోయిన లచ్చయ్య ఉప్పలమ్మకు ముగ్గురు కుమారులు వెంకన్న, నరసయ్య,మహేష్ లుకాగాభార్య ఉప్పలమ్మ అనారోగ్యంతో మృతి చెందంది.కొద్ది రోజులకేరెండవ కుమారుడు,తరువాత పెద్ద కుమారుడు,మరి కొద్ది రోజుల గడువులోనే చిన్న కుమారుడు మృతి చెందడంతో తీవ్ర మనస్థాపానికి గురైన లచ్చయ్య అనారోగ్యం పాలైబుధవారం మృతి చెందాడు. ముగ్గురు కొడుకులు మృతి చెందడంతో పెద్ద కొడుకుకు ఇద్దరు కూతుర్లు కాగా తాత లచ్చయ్యకు మనవరాలు తలకోరివి పెట్టింది.ఒక కుటుంబంలో వరుసగా చావులతో ఒకరిని మించి ఒకరు కుటుంబాన్ని వదిలేయడంతో దిక్కుతిన స్థితిలో చిన్నారులు ఉన్నారని గ్రామస్తులు వాపోతున్నారు.ఎవరైనా దాతలు ఉంటే సహాయం అందించాలని గ్రామస్తులు అన్నారు.

## ప్రధాన రహదారి అసంపూర్తిగా ప్రజల ప్రాణాలపై ఇంత నిర్లక్ష్యమా

### - జనగామ వాహనదారుల ఆవేదన





**జనగామ టౌన్ సెప్టెంబర్ 17మేజర్ న్యూస్ సూర్య** జనగామ జిల్లా కేంద్రంలో జనగామ నుండి హైదరాబాద్ వెళ్లే రహదారిలో సురక్ష హాస్పిటల్ సమీపంలో నిత్యం ప్రజలు ప్రయాణించే రోడ్డు మార్గంలో డివైడర్ వర్క్ జరుగుతున్న సమయంలో భారీ గుంత తీసి అసంపూర్తిగా వదిలివేయడం జరిగింది దీనివలన జిల్లా కేంద్రంలో హైదరాబాద్ ప్రధాన రహదారి మరియు నిత్యం జనావాసాలు తిరిగే ప్రదేశం కాబట్టి డివైడర్ చూడకుండా సడన్గా వాహనదారులు యూటర్న్ తీసుకుంటే భారీ ప్రమాదం జరిగే విధంగా ఉంది అయినప్పటికీ ఇప్పటివరకు భవనాలు రహదారుల శాఖ , మున్సిపల్ శాఖ, కనీసం పోలీస్ శాఖ అయిన ఇటువంటి హెచ్చరిక గుర్తులను ఏర్పరచలేదు, ప్రజలపై ఇంత నిర్లక్ష్యం ఎందుకని వాహనదారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకొని డివైడర్ వర్క్ ను ఎటువంటి ప్రాణ నష్టం జరగకముందే త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## షేకియాకుబ్ ను సన్మానించిన ఎస్ టి ఓ రఫీ



**గూడూరు సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్( హెచ్143) గూడూరు మండల అధ్యక్షుని గా షేక్ యాకుబ్ ఎంపికైన సందర్భంగా ఎస్ టి ఓ రఫీ, చొక్కా రావు లు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన వి6 వెలుగు రిపోర్టర్ షేక్ యాకూబ్ ను శాలువా కప్పిసన్మానించారు స ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా వివిధ పత్రికలో పనిచేస్తూ ప్రజల కష్టసుఖాలను పత్రిక ద్వారా ప్రభుత్వాన్ని చేరవేసిన వ్యక్తి యాకూబ్ అని కొనియాడారు. ఈరోజు మండల అధ్యక్షుడు గా ఎన్నికవ్వడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజల సమస్యలను వెలికితీయడంలో ముందు ఉండడంతో పాటు, జర్నలిస్టుల సమస్యలు కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నామని తెలిపారు. విలేకరి వృత్తిలో ఎన్నో ఆటుపోట్లు ఎదురవుతున్నప్పటికీ ప్రతి సమస్యను సామరస్యంగా పరిష్కరించి మంచి వార్తలు రాయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## పోషకాహారంతో పాటు విద్యను మెరుగుపరచడమే ప్రధమ లక్ష్యం

### - మరిపెడ సెక్టార్ సిడిపిఓ ఎల్లమ్మ



**నర్సింహులపేట,సెప్టెంబర్17 సూర్య మేజర్ న్యూస్.** పోషకాహారంతో పాటు మెరుగైన విద్యను విద్యార్థులకు అందించడమే అంగన్వాడీల ప్రధమ లక్ష్యమని మరిపెడ సెక్టార్ సిడిపిఓ ఎల్లమ్మ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషన్ బి,పడాయి బి అనే శిక్షణ కార్యక్రమాలు రెండో రోజు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణలో అంగన్వాడీలకు వినూత్నంగా బోధనా పద్ధతులు,పిల్లలకు అవసరమైన నైపుణ్యాలు,అభ్యాస వాతావరణాన్ని మెరుగుపరచడం వంటి సామర్థ్యాలపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.ఈనెల 16 నుంచి18వ తేదీ వరకు మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు కొనసాగుతాయని అన్నారు.బాలికల విద్య,ఆరోగ్యం ప్రాముఖ్యత అంగన్వాడి కేంద్రాలు చేయాల్సిన కార్యక్రమాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.శిక్షణ అనంతరం వీరు నేర్చుకున్నది కేంద్రాల్లో అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు షకీరా బేగం,కవిత,సుధ అంగన్వాడీలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభ



**కేసముద్రం,సెప్టెంబర్ 17:** కేసముద్రం మండలం జ్యోతిరావు పూలే సెంటర్ లో బుధవారం ఎంసిపిఐయు, ఏఐసిటియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ యు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. దేశ్ ముక్ లకు, జమీందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా ఎర్రజెండా చేబూని భూముల కొరకు చేసిన పోరాటమే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని అన్నారు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కావాలని పోరాటాలు నిర్వహించి 3500 గ్రామాలలో విముక్తి గావించి 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ పోరాటంలో 4500 మంది వరకు చనిపోయినారని కంచ వెంకన్న అన్నారు. ఈ మహత్తర పోరాటం ప్రపంచంలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని,ఆ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై, అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకై ఉధృతమైన పోరాటాలు చేసిన రోజే వారికి ఘనమైన నివాళులు అని కంచ వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ యు నాయకులు వేల్పుల వెంకన్న, ధారావత్ రమేష్ ఏ ఐ సి టి యు నాయకులు నేరడ వీరస్వామి, వల్లందాస్ పుష్ప,గుగులోతు రాజు, ధారావత్ వీరన్న, అలువాల శ్రీకాంత్, బుచ్చమ్మ, భాగ్యమ్మ, ఊర్మిళ,భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహం బియ్యం అక్రమంగా విక్రయం





**గూడూరు సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టి కరమైన భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో మెనూ చార్జీలు పెంచిన గాని వసతి గృహ నిర్వాహకులు వారి చేతివాటం చూపిస్తున్నారు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కస్తూర్బా బాలికల వసతి గృహానికి సంబంధించిన ఐదు క్వింటాల సన్న బియ్యం ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత ఇప్పల్ తండా కు చెందిన ఇస్లావత్ వీరన్న కు అక్రమంగా విక్రయించగా విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు బియ్యం తరలిస్తున్న ట్రాక్టర్ను వెంబడించి ఇప్పలదండాలోని ఇస్లావత్ వీరన్న ఇంట్లో డంపు చేస్తుండగా పట్టుకున్నారు గతంలో కూడా చాలాసార్లు కాస్తూర్బా హాస్టల్ కు సంబంధించిన వంట సామాగ్రి పలుమార్లు హాస్టల్ నుండి బయటికి పోవడం జరుగుతుందని ఈసారి ఆధారాలతో పట్టుకున్నామని వారన్నారు ఉప్పల్ తండాలో అక్రమంగా నిల్వచేసిన ఐదు క్వింటాల బియ్యాన్ని రెవెన్యూ ఆర్ ఐ షబానా బేగం మండల రెవెన్యూ కార్యాలయానికి తరలించారు.

## కన్నుల పండుగ గా విశ్వకర్మ జయంతి



**డోర్నకల్ సెప్టెంబర్ 17: మేజర్ న్యూస్ (సూర్య)** జగత్ సృష్టి కర్త విశ్వకర్మ భగవాన్ జయంతిని పురస్కరించుకుని డోర్నకల్ లో విశ్వకర్మ కులసంఘం విరాట్ విశ్వకర్మ ఇంటిగ్రేటెడ్ పీపుల్స్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వకర్మ జెండా ఆవిష్కరణ, ప్రముఖులకు సన్మానాలు చేసారు.అనంతరం డోర్నకల్ పురవీధుల్లో ర్యాలీ జరిపి మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్, డోర్నకల్ సిఐ చంద్రమౌళి, రైల్వే ఐఓడబ్ల్యూ ఆఫీసర్ అఖిల్ విశ్వకర్మ, ఫైర్ డిపార్ట్మెంట్ ప్రసన్న కుమార్, విశ్వ కర్మ గౌరవ అధ్యక్షులు కడివెండి మహేష్, విశ్వకర్మ మండల అధ్యక్షులు ధామోదరాచారి, విశ్వకర్మ పట్టణ అధ్యక్షులు కుందోజు లవన్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జన్మదిన వేడుకల్లో రక్తదానం చేసిన రమేష్

### - బిజెపి సీనియర్ నాయకులు తోట రమేష్

**నెల్లికుదురు సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్( సూర్య)** భారతదేశ అభివృద్ధికి నిదర్శనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిలుస్తున్నారని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తోట రమేష్ అన్నారు. బుధవారంమండలంలోని నైనాల గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులురమేష్ ఆపరేషన్ సింధూరం త్రిబుల్ తలాక్ 370 ఆర్టికల్ చరిత్రత్మక సమస్యలను సునాయసనంగా ఎదిరించిన గెలిచిన మహోన్నతమైన మహానీయుడు మన ప్రియతమైన



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు.అనంతరం తోట రమేష్ మాట్లాడుతూ వారి తల్లి అనారోగ్యం ఉన్నప్పుడు రక్తదానంచేయడం జరిగిందని,మళ్లీ దైవ సమానులైన మోదీ జన్మదిన వేడుక సందర్భంగా రక్తదానం చేయడం ఆనందంగా ఉందని అన్నారు.



## స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం





**తరిగొప్పుల సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా పాటు చుట్టుపక్కల పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు రాజేందర్ మరియు మహేందర్ అన్నారు స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో వారు పాల్గొని గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పిస్తూ శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు జాలు బాయి తండా గ్రామపంచాయతీలో కార్యదర్శి రాజేందర్ తోపాటు చుట్టూ ఉన్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండాలని వారు శ్రమదానా కార్యక్రమాన్ని నిర్వహించారు దీనితో పాటుగా అంక్షాపూర్ గ్రామపంచాయతీలో గ్రామ కార్యదర్శి మహేందర్ మంచినీరు కలుషితం జరగడం వల్ల రాబోయే అనర్థాల గురించి గ్రామంలోని ప్రజలకు కూలంకుషంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 17):-** జనగామ పట్టణంలోభారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా అత్యధికంగా యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదాతలుగా తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో అనిల్ గౌడ్ మరియు గోగికర్ బాలాజీ సురోజు హరిప్రసాద్ పెద్దోజు జగదీష్ జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ డాక్టర్ బిక్షపతి శివరాజ్ యాదవ్ ఉడుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**నల్లబెల్లి , సెప్టెంబర్ 17 ,మేజర్ న్యూస్ సూర్య,** నల్లబెల్లి మండలంలోని నందిగామ గ్రామపంచాయతీ ఆవరణంలో పంచాయతీ కార్యదర్శి వడ్డీరాజు ఆధ్వర్యంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి ప్రజా పాలన ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు సమాన హక్కులు కలిగి ఉంటారని విద్యార్థులు భవిష్యత్తులో పౌరులు గా నిజాయితీ కర్తవ్యంతో సమాజానికి సేవ చేయాలనే తెలంగాణ విమోచన దినోత్సవం చరిత్రలో గౌరవప్రదమైన రోజని నిజాం పాలనలో ప్రజలు అనేక కష్టాలు అన్యాయాలు అనుసరించిన విషయాన్ని తెలిపారు. స్వాతంత్ర సమరయోధులు త్యాగాలను గుర్తు చేస్తూ విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి ఉపాధి రంగాలలో అనేక మార్పులు వచ్చాయని మంచి చదువులు చదివి సాంకేతిక పరిజ్ఞానం సాధించాలన్నారు. కారోబార్ రాజకుమార్ ఎంపీడబ్ల్యూ రాజు సునీత కౌసల్య హరీష్ కిషన్ ఫీల్డ్ అసిస్టెంట్ టి విజయ రాణి మహిళా సంఘాల సి ఏ వైనాల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు